




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 24 ఆగస్టు 2025
పేజీలు 08

# ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు డబుల్ బొనాంజా!

- స్త్రీ శక్తి పథకం అమలుతో డబుల్ డ్యూటీలు
- అదనపు జీతం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటన

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేయడం తో డ్రైవర్లు కండక్టర్లకు డబుల్ డ్యూటీలు చేయాల్సి వస్తోంది. అందుకే వారికి ఇచ్చే డబుల్ డ్యూటీ డబ్బులు పెంచారు. డ్రైవర్లకు రూ .1000 కండక్టర్లకు రూ .900 ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథ కంలో భాగంగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించొచ్చు శక్తి పథకంను ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు లాంచనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రారంభించడంతో జీరో ఫెయిర్ టికెట్ జారి మొదలైంది. అయితే ప్రయాణి కులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ముం దస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఉమ్మడి అనంత జిల్లా లో ఎక్కడ ఫిర్యాదులు రాకుండా ఆర్టీసీ సిబ్బందికి ఆదే శించారు. సమావేశాలు నిర్వహించి జాగ్రత్తగా విధులు నిర్వహించేలా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. గ్యారేజీ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించేలా దిశ దశను నిర్దేశించారు. ఎలాంటి ఆటంకం లేకుండా ఉద్యోగులు బాధ్యతగా పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.



మిగతా 4లో

# డిఎస్సీ జిల్లా టాపర్లుగా అక్క, తమ్ముడు




**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని లక్ష్మీపురం లో ఒకే కుటుంబం లో ఇద్దరూ డీఎస్సీలో ఉత్తమ ప్రతిభ సాధించారు. రైల్వే స్టేషన్ వద్ద లక్ష్మీపురం లో నివాసం ఉన్న మటన్ బాలు నాయక్,లీలా బాయి కుమార్తె విజయలక్ష్మి, మూడవ కుమారుడు శ్యాంసుందర్ నాయక్‌లు ఇద్దరూ శుక్రవారం విడుదల అయిన డి ఎస్సీలో ప్రతిభ సాధించి

మిగతా 2లో

# వర్షాకాలంలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలి

కడవకల్లులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వినోద్ కుమార్.వి



**పుట్లూరు, తాడిపత్రి, మేజర్ న్యూస్ :** వర్షాకా లం నేపథ్యం లో అన్నిచోట్ల పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, పిలుపునిచ్చారు. శనివారం పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో ఆగస్టు నెలకు సంబంధించి వర్షాకా లం పరిశుభ్రత అనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి సర్కిల్ లో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు గ్రామంలో లబ్ధిదా రులు లక్ష్మీదేవి, భూలక్ష్మి ఇంటి వద్ద ఒక్కొక్కటి 6,000 రూపాయల నిధులతో ఉపాధి హామీ కింద నిర్మిస్తున్న వ్యక్తిగత సోక్ పిట్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత సోక్ పిట్లను ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉంది, వీటి గురించి మీకు ఎవరు తెలిపారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, ఇంటిముందు నీటి గుంతను ఏర్పా టు చేసుకుంటున్నామని, దీని ద్వారా వృధా నీరు అక్కడే ఇంకిపోతుందని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ కింద మంజూరైన సిసి రోడ్స్ ని మొదలు పెట్టాలని, గ్రామంలో మ్యాజిక్ డ్రైన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. సంపద కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో డెమో చేసి చూపించారు. పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్ ను పరిశీలించారు. పాఠశాల ప్లేగ్రౌండ్ కోసం అవసరమైన స్థలం గ్రామంలో గుర్తించాలని తహసీల్దార్ కి జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి

మిగతా 2లో




## సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

### – మండల వైద్యాధికారి సోమేశ్ కుమార్



కుందుర్పి మేజర్ న్యూస్: మండల పరిధిలోని శనివారం ఎనుముల దొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్యాధికారి సోమేశ్ కుమార్ సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలి. డెంగ్యూ లక్షణాలు సాధారణ జ్వరాల లాగే ఉంటాయి కానీ, కొన్ని ప్రత్యేకమైన లక్షణాల ద్వారా గుర్తించవచ్చు అని, హై ఫీవర్ ఉన్నట్టుండి జ్వరం వస్తుందని 2 నుంచి 7 రోజుల వరకు ఉంటుందని తీవ్రమైన తలనొప్పి కళ్ళ వెనక భాగంలో విపరీతమైన నొప్పి ఉంటుందని బాడీపెయిన్స్ కీళ్లు కండరాల నొప్పి చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. డెంగ్యూ జ్వరాన్ని నివారించాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు డెంగ్యూ లక్షణాలు ఎవరికైనా కనిపిస్తే సొంతంగా మందులు వాడటం ప్రమాదకరమని వెంటనే డాక్టర్ను కలిసి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ని కలవడం దోమల నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం ఈ జాగ్రత్తలు పాటిస్తే డెంగ్యూ నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు.

## శరవేగంగా జరుగుతున్న పాఠశాల భవన నిర్మాణం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని పాలవాయి గ్రామంలో అర్ధాంతరంగా మధ్యలో ఆగిపోయిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన స్వంత నిధులతో ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా 50 లక్షలతో తిరిగి ప్రాంభించారు.ఇప్పటికే పాఠశాల గోడలు, ప్లాస్టింగ్ పనులు చక చక జరుగుతుండగా, మరో ఒక్క భవనాలకు అమర్చేందుకు అవసరమైన తలుపులు, కిటికీలు, టైల్స్ ఇప్పటికే పాఠశాలకు చేరుకు న్నాయి. దీంతో పనులు మరింత వేగంగా జరుగుతున్నాయి. పనులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేషులు, అమరా రామ్మోహన్ చౌదరి దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తూ, పనులు త్వరగా జరిగేలా చూస్తున్నారు.. దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఒక యజ్ఞంల పాఠశాల భవనాలను నిర్మిస్తుండటంతో ఎల్లప్పుడూ ఋణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## పట్టు శాఖ ఆధ్వర్యంలోపట్టు రైతులకు శిక్షణ



కంబకూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సచివాల యం బి2 పరిధిలో గల ఓబగానిపల్లి గ్రా మంలో శనివారం పట్టు శాఖ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని పట్టు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాంకేతిక విధానం ద్వారా మల్బరీ పంట యాజమాన్య పద్ధతుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు . తక్కువ పెట్టుబడితో, ,ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. అదేవిధంగా మల్బరీ రైతులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయి తీలు , ఆ రాయితీలను ఎలా పొందాలన్న విషయాలపై వివరించారు. ఈ శిక్షణ అవగాహన కార్యక్రమంలో సెరికల్చర్ ఆధికారులు అరుణకుమారి,కుసుమ కుమారి, లక్ష్మీదేవమ్మ కృ షి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు ,అగ్రికల్చర్ అసిస్టెంట్ గాయత్రి రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు యూరియా డిఏపి ఎరువులను విక్రయించాలి

### – తహసిల్దార్ ఈశ్వరమ్మ వ్యవసాయ అధికారిణి వాసుకి రాణి



శెట్టూరు మేజర్ న్యూస్: మండల కేంద్రం లో శనివారం తహసీల్దార్ ఈశ్వరమ్మ, వ్యవసాయ శాఖ అధికారిని వాసుకి రాణి పలు ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన గుర్తింపు కలిగిన ఎరువులు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అమ్మాలని ధరల పట్టికను ఏర్పాటు చేయాలని బిల్లులు విక్రయ రికార్డులను పరిశీలించారు.అలాగే ఎరువుల సంచుల నాణ్యత సీల్ ప్యాకేజీలను పరిశీలించి డీలర్ లైసెన్సులు సంబంధిత రికార్డులను కూడా పరిశీలించారు. ప్రతి రైతు తమ పొలాలల్లో పచ్చిరొట్ట ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలని,పచ్చిరొట్ట ఎరువుల వలన నేల నిర్మాణాన్ని మెరుగుపరుస్తుందని నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతాయని, కలుపు మొక్కలు అదుపులో ఉంటాయని జనుము జీలుగా పెసర,పిల్లి పెసర,అలసంద వంటి పంటలను ఉపయోగించాలని తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పచ్చి రొట్టె ఎరువులు ఉత్తమమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణదారుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలి

మొదటి పేజీ తరువాయి

, మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం మొదలైందని, వర్షాకాలంలో మనం పాటించాల్సిన పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. గ్రామంలో రోడ్లు ఉన్నా డ్రైన్ లేదని, నిధులు చూసి డ్రైన్స్ మంజూరు చేస్తామని, గ్రామంలో మారెమ్మ ఆలయం నుంచి లోపల ఉన్న కాలనీకి నీరు నిల్వ ఉండకుండా వెళ్లేలా మ్యాజిక్ డ్రైన్ ని మంజూరు చేస్తున్నామన్నారు. 50 శాతం యూరియా ప్రభుత్వం వద్ద ఉందని, 50 శాతం ప్రైవేటు వారికి ఇవ్వడం జరిగిందని, ప్రైవేట్ వారు యూరియా కావాలని అడిగితే యూరియాతోపాటు కాంప్లెక్స్ తీసుకోవాలని, దాని నుంచి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చాయని, వారందరిపై కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ఇప్పుడు ఖరీఫ్ కి కావాల్సిన యూరియా మాత్రం రైతులు తీసుకోవాలన్నారు. రైతులకు ఎంత అవసరం అవుతుందో అంత యూరియాను మాత్రమే తీసుకోవాలన్నారు. అనంతరం షెడ్



మిత్రలు, క్లాప్ మిత్రలకు యూనిఫామ్ పంపిణీ చేసి, శాలువా కప్పి జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో రామసుబ్బయ్య, డ్వామా పిడి సలీమ్ భాష, డ్వామా తాడిపత్రి ఏపిడి పుల్లారెడ్డి, ఏపిఓ తులసిప్రసాద్, తహశీల్దార్ శేషారెడ్డి, ఈఓఆర్డీ శివప్రసాద్, సర్పంచ్ రామాంజనేయులు, హౌసింగ్ ఏఈ సంధ్య, పంచాయతీ సెక్రెటరీ ఈశ్వరమ్మ, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ జిల్లా టాపర్లుగా అక్క, తమ్ముడు

మొదటి పేజీ తరువాయి

ఇద్దరు ఉద్యోగాలు సాధించారు. ఎస్ ఏ హిందీ ఎస్టీ భాగంలో విజయలక్ష్మి జిల్లా మొదటి ర్యాంకు సాధించగా ఆమె తమ్ముడు ఎస్ ఏ ఇంగ్లీష్ లో శ్యాంసుందర్ నాయక్ కు 4వ ర్యాంకు సాధించాడు. డి ఎస్ ఈ కోసం హిందీ విభాగం కోసం విజయలక్ష్మి విజయ నగరం లో ప్రత్యేకంగా సాయి సెంటర్ కోచింగ్ తీసుకుందన్నారు. అదేవిధంగా శ్యాం సుందర్ నాయక్ కూడా నల్గొండలో జాన్స్ అకాడమీలో ప్రత్యేక కోచింగ్ తీసుకుని డిఎస్ ఈ కోసం రెండేళ్లు కష్టపడి చదివా మని ఖచ్చితంగా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదవడం జరిగిందన్నారు. కష్టాన్ని తగిన ఫలితంగా ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు రావడం, మా అన్న చంద్రశేఖర్ నాయక్ కు కూడా 2018లో లెక్చరర్గా పోస్టింగ్ వచ్చిందన్నారు. అందరమూ ప్రభుత్వ ఉద్యోగులుగా సాదించడం పట్ల అందరికీ సంతోష దాయకమన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్, లీలా భాయి దంపతులు మాట్లాడుతూ మా కుటుంబం నిరుపేద కుటుంబం అయినప్పటికీ పిల్లల విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, అనేక ఇబ్బందులను ఎదుర్కొని వారిని చదివించి నందుకు దేవుని దయవల్ల వారు కష్టపడి చదివి మా కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉత్తమ ప్రతిభను చాటి భావితరానికి అనేకమంది విద్యార్థుల ను ఉత్తమ భారత పౌరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ ఉపాధ్యాయులు కావడం చాలా గర్వకారణంగా ఉంది అని ఆనందం వ్యక్తం చేశారు.

## తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడు ముస్లిం మైనారిటీలు అండగా ఉంటాం

పామిడి మేజర్ న్యూస్ పామిడి మండలంలో పట్టణ టిడిపి కార్యాలయం నందు ఇటీవల గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన కొట్ట మాలిక్ బాషాకి పదవి ఇచ్చినందుకుగాను గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం , ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కృతజ్ఞతలు తెలుపుతూ పామిడి పట్టణ మరియు మండలం ముస్లిం మైనార్టీ సోదరులు పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి ముస్లిం సోదరులు అండగా ఉన్నారని అదేవిధంగా మన గుంతకల్లు నియోజకవర్గం లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి సమాన న్యాయం చేస్తానని చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారమే ముస్లిం మైనటువంటి కొట్టం మాలిక్ భాషాకి గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి కట్ట పెట్టినందుకు జీవితాంతం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , గుమ్మనూరు ఈశ్వర్ కి రుణపడి ఉంటామని తెలిపారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో కూడా ఇచ్చిన హామీని అన్ని స్థానాల్లోనూ మనఅభ్యర్థులను గెలిపించుకొని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కానుక ఇస్తామని అన్ని పార్టీలు కలిపి కూటమి పవర్ ఏంటో చూపిస్తామని కూడా పామిడి ముస్లిం మైనార్టీ లు తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ , మండల ముస్లిం మైనారిటీలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు

### భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి , ఆయన సతీమణి కాపు భారతి, తనయుడు కాపు ప్రవీణ్ రెడ్డి ఉదయమే స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు .. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సందర్భంలో స్వామివారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు పాల్గొన్నారు.

## గుమ్మగట్టలో ఫర్టిలైజర్ షాపులలో తనిఖీ



గుమ్మగట్ట, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలంలో యూరియా కొరతతో రైతులు ఆందోళన చెందుతున్న నేప థ్యంలో శనివారం గుమ్మగట్ట మండలంలోని గుమ్మగట్ట గ్రామంలో ఫర్టిలైజర్ షాపుల ను రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఉదయం తహసీల్దార్ రజాక్ వలి, ఏ ఒ నిర్మల్ కుమార్, ఎస్ఐ ఈశ్వరయ్య బృందం ఎరువులు, పురుగుమందుల దుఖానాలను తనిఖీచేసి రికార్డులు, స్టాక్ వివరాలను పరిశీలించారు. యూరియా అక్రమంగా నిల్వ చేసినా, అనుమతికి మించి విక్రయాలు చేసినా చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు.

## శ్రావణమాసం తిథి అమావాస్య పూజలు



**బెలుగుప్ప మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామం లో శ్రావణమాస తిథి అమావాస్య చివరి శనివారం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు సామూహిక పంచామృత అభిషేకం, తమలపాక్ష పూజ విశేష తులసి మాల అలంకరణ మహా మంగళహారతి నిర్వహించారు అనంతరం గ్రామ పొలిమేర చుట్టూ అష్టదిక్పాలక (నాలుగు దిక్కులు నాలుగు మూలలు) బలి అన్నం (చలువ చల్లుట) దీని ముఖ్య సంకల్పం గ్రామంలో ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి పాడి పంటలు బాగుగా పండి మరియు గ్రామంలో నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి పిల్లలకు విద్యాబుద్ధులు ప్రాప్తి వివాహ సంతాన ప్రాప్తి పొంది రాజకీయ పదోన్నతులు పొంది గ్రామం సుసంపన్నంగా ఉండాలని కోరుకుంటూ దేవాలయం అర్చకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ భజన బృందం కలిసి గ్రామ పొలిమేర చుట్టు (బలి అన్నం) చలువ చల్లడం జరిగినది

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**బెలుగుప్ప మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బెలుగుప్ప మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తహసిల్దారు అనిల్ కుమార్ మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మరియు ఏఎస్ఐ రాందాస్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. రెండు ఎరువుల దుకాణంలో ఎరువుల సరఫరా చేసిన వివరములు రైతుకు పంపిణీ చేసిన వివరములు మరియు ప్రస్తుతం గోదాములలో ఉన్న నిల్వలను తనిఖీ చేశారు. యూరియా దుకాణాలలో అందుబాటులో ఉందా లేదా అని తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులను రైతులకు విక్రయించాలని లేని పక్షంలో దుకాణం పై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## పొగాకు ఉత్పత్తుల వలన అనర్థాలపై అవగాహన



**బెలుగుప్ప మేజర్ న్యూస్:** ఎంఈఓ మల్లారెడ్డి సూచ నల మేరకు బెలుగుప్ప మండలంలో పొగాకు ఉత్ప త్తులను వాడకం వలన జరిగే అనర్థాలను ప్రజలకు వివరించడం జరిగినది, పొగాకు ఉత్పత్తులను వాడ దం వలన తలనొప్పి, ఊపిరితిత్తులు పాడవడం తో పాటు అతి ప్రమాదకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్, మరియు మెదడుకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది , పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రజలచే సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు, ఈ సిగ్నేచర్ క్యాంపెయిన్ లో చురుకుగా పాల్గొన్న బెలుగుప్ప ఉన్నత పాఠశాల విద్యార్థిని బి నిఖిత కు జిల్లా వైద్యశాఖ తరపున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ప్రోత్సాహకం అందించడం జరిగినది పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా పాల్గొన్న విద్యార్థులనుఎంఈఓ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగినది

## ఎరువుల దుకాణా లను ఆకస్మిక తనిఖీ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను శనివారం మండల తహశీల్దార్ బాబు రావు, మండల వ్యవ సాయ శాఖ అధికారి షాదాబ్‌లు ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గోపాల్ ఫర్టిలైజర్స్, రామాం జనేయ ఫర్టి లైజర్స్, సుబహాన్ ఫర్టిలైజర్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల దుకా ణం నందు ఉన్నటువంటి ఎరువుల నిల్వలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా నిల్వలు కొరత సృష్టించి, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులను విక్రయించిన చట్టపరమైన చర్యలను తీసుకుంటామని ఎరువుల దుకాణదా రులకు హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా ఆధునిక నూతన ఒడ వడికలతో తయారు చేసినటువంటి నానో యూరియా అందు బాటులో ఉందని అదేవిధంగా పంటల ఆకులపై పిచికారి చేయడం వల్ల పైన వేసే యూరియా వాడకాన్ని 50 శాతం వరకు తగ్గించవచ్చని అధికారులు తెలియ జేశారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం

# అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

:మండల టిడిపి నాయకులు




**బెలుగుప్ప మేజర్ న్యూస్:** మండలంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నందు టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు, అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకం సంబంధించి చాలామంది రైతులకు జమ చేయడం జరిగిందని. కేవైసీ చేయని 31,000 మంది రైతులు 77 కోట్లు రూపాయలు శుక్రవారం నుంచి జమ చేయడం జరుగుతున్నదని. తిరుపతి కొండపైకి ఉచిత బస్సుసౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యంగా కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలోనూ పరుగులు తీస్తుందని, అభివృద్ధిలో సిసి రోడ్లు అయితేనే డ్రైనేజీలు అయితేనే చేస్తూ, సంక్షేమ కూడా అందిస్తూ ఉందని, సూపర్ సిక్స్ పథకంలో సంవత్సరం మూడు సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ , ఉచిత బస్సు సూపర్ సిక్స్ కార్యక్రమాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోయినా ఇది రైతుల ప్రభుత్వమని సీఎం చంద్రబాబు , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధర్యంలో రైతులకు ప్రతి కార్యక్రమం అందుబాటులో తెస్తున్నారని, ముఖ్యంగా నూరు రోజుల్లోనే 3,700 కోట్లతో మాల్యాలనుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు చేసి లైనింగ్ పనులు పూర్తి చేసి పది పంపులతో మూడు రోజుల్లోనే జీడిపల్లి రిజర్వాయర్ ఉండే విధంగా చర్యలు తీసుకున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని దాన్ని, గతంలో 20 రోజుల్లో రిజర్వాయర్ నిండేదన్నారు, అంతేకాక గత ప్రభుత్వం ఫసల్ బీమా గురించి పట్టించుకోలేదని కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2022 నుంచి 24 వరకు ఫసల్ బీమా 77 కోట్ల జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, అప్పుడే రైతుల ఖాతాలో జమవుతున్నాయని, వికలాంగుల పెన్షన్లు మీద అనవసరమైన గందరగోళం వైఎస్ఆర్సిపి పార్టీ చేస్తుందని, అర్హత లేని వారికి పెన్షన్లు తీసేస్తే తప్పేమని, పొరపాటున అర్హత ఉన్న వాళ్ళు ఎవరికైనా పోయి ఉంటే అప్లై చేసుకోవచ్చు ప్రభుత్వం చెబుతున్న వైయస్సార్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందన్నారు, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఏవి ఇవ్వలేదని వైయస్సార్ పార్టీ నానా రభస చేస్తుంటే కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తుంటే, మేమే అన్ని పథకాలు ప్రభుత్వం మెదలు వంచి చేపిస్తున్నామని వైయస్సార్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు, గత ప్రభుత్వంలో 10 ఎకరాలపై ఉన్న వారికి రేషన్ కార్డ్ రద్దు చేసిన ఘనత వైయస్సార్ దే అన్నారు, ఫ్రీ బస్సు అమలు చేస్తే చిన్న చిన్న గొడవలు మహిళలు పడితే దాన్ని కూడా రాద్ధాంతం చేస్తున్నారన్నారని, ఏ ప్రభుత్వం కూడా డీఎస్సీ నెలలోపు ఫలితాలు ఇచ్చిన దాఖలాలు లేవని కానీ కూటమి ప్రభుత్వం లోపు ఫలితాలు ఇచ్చి ఆగస్టు నెలలోనే ఉపాధ్యాయులు పోస్టింగ్ ఇవ్వడం జరుగుతుందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, వెంకటస్వామి, ఎర్రి స్వామి, తిప్పేస్వామి, పర్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రి శాఖా గ్రంథాలయం తనిఖీ



**తాడిమర్రి, మేజర్ న్యూస్:** శాఖా గ్రంథాలయాన్ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ, కార్యదర్శి పి. రమ వార్షిక తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీలో భాగంగా శాఖా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చారు .గ్రంథాలయ పన్ను వివరాములు అడిగితెలుసుకొని పెండింగ్ లో ఉన్న గ్రంథాలయ పన్ను బకాయలు వెంటనే వసూలుచేయుటకు కృషిచేయవలనని గ్రంథాలయాధికి ఆదేశాచ్చారు అనంతరం పాఠకులతో మాట్లాడుతూ గ్రంథాలయ పనితీరుగురించి అడిగి తెలుసుకొని, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములను ఉపయోగించుకోవాలని తెలియజేసారు.

## రెవిన్యూ కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతి



**తాడిమర్రి , మేజర్ న్యూస్ :** తహసిల్దారు కార్యాలయంలో శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమములో తహసిల్దారు భాస్కరరెడ్డి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి, నిరుపేద కుటుంబంలో పుట్టి, చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యాద న్నారు. 1940, 1950 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించాదన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా నిలిచి ఆంధ్రకేసరి అని పేరు పొందినరన్నారు, ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యు అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు పాల్గొనడం జరిగింది

## రాయితీతో ఇస్తున్న డ్రిప్,స్ప్రింక్లర్‌లను రైతులు సద్వినియోగం చేసుకోండి

-ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ

- ఏపీఎంఐపి పిడి సుదర్శన్




**హిందూపురం మేజర్ న్యూస్:-** రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన రైతులందరికీ ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ద్వారా రాయితీ తో డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయం కల్పించడం జరుగుతుందని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్ పేర్కొన్నారు. స్థానిక హిందూపురం ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏ.పీ.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, ప్రాజెక్టు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్స్ అవసరమైన రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సత్యసాయి జిల్లాకు 14 హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేసేందుకు లక్షల నిర్దేశించగా ఇప్పటికే 1400 హెక్టార్లను గుర్తించి 559 హెక్టార్లకుకలెక్టర్ నుండి అనుమతులు పొందడం జరిగిందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ అవసరమైన రైతులు వారి గ్రామ పంచాయతీ లోని రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ అవసరమైన రైతులు 1-బి, ఎఫ్.ఎం.బి. స్కెచ్, పొలం చెక్కుబంది సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, కరెంట్ బిల్లు. యస్.సి,యస్.టి, రైతులు కుల ధ్రువీకరణ పత్రం జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సంవత్సరం ఎస్సీ, ఎస్టీ రైతులకు పట్టాదారు పాసు పుస్తకంలో 5 ఎకరముల వరకు100% సబ్సిడీ, పట్టాదారు పాస్ పుస్తకంలో 10 ఎకరాల వరకు ఉన్న ఇతర రైతులకు 90% సబ్సిడీతో 10 ఎకరముల పైన ఉన్న రైతులకు 50% సబ్సిడీ సబ్సిడీ ప్రకారం డ్రిప్, స్ప్రింక్లర్స్ కావాల్సిన రైతులు అన్ని కులాల వారికి 50% సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మరింత సమాచారానికి ఆయా డివిజినల్ ఎం.ఐ.ఏ.ఓ.లను సంప్రదించాలని సూచించారు. ఫీల్డ్ సర్వే అయిన వెంటనే బీ.ఓ.క్యూ.(ఎస్టిమేషన్) అయిన రైతులు ఆన్ లైన్ పేమెంట్స్ ఫోన్ పే, గూగుల్ పే, నెట్ బ్యాంకింగ్ ద్వారా డీ.డీ. లు అంద చేయాలని కోరారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. తెలియజేశారు. అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## “ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర పాటించాలి”

### డి యం హెచ్ ఓ డాక్టర్ .ఈ .బి .దేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయం ఆవరణం నందు స్వచ్ఛ ఆంధ్ర “కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఈ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం ప్రాంతాన్ని శుభ్రపరచడం తో పాటు మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆసుపత్రి ఆవరణం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని సూచించారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాధ్యతగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, మలేరియా అధికారి ఓబులు ,డా నరేంద్రరెడ్డి , హెచ్ ఈ ఈ ఓ నాగరాజు ,డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,బలరాంరెడ్డి,ఎన్ హెచ్ ఎం కిషోర్ ,సురేష్ ,ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : చివరి శ్రావణమాస శనివారం సందర్భంగా మండలంలోని ప్రసిద్ధిగాంచిన ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. చివరి వారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున క్యూలైన్లో బారులు తీరారు.. సందర్భంగా స్వామి వరకు ఉదయం నుంచి సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ , వెండి కవచలంకరణ, బంగారు పాదములు అలంకరణ, మహా పుష్పాలంకరణ, తదితర ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ దేవాదాయ శాఖ అధికారి కే. నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు... ఈ సందర్భంగా శ్రావణమాస చివర వారం కావడంతో భక్తులకు తమ వంతు సహాయ సహకారంగా మురడి గ్రామానికి చెందిన పెద్దమడి శివారెడ్డి కుమారుడు పెద్దమడి ఆనంద రెడ్డి, రాయదుర్గం మార్కెట్ మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర్, ఆలయ మాజీ ధర్మకర్త పెద్దమడి వెంకట్ రెడ్డి, ఉదయం నుంచి పర్యవేక్షించారు..

## నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీరని ద్రోహం

### వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: : నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేస్తుందని వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు వై. రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. శని వారం వైసిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎన్నికల్లో ఇంటింటికి తిరిగి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ఉద్యోగం లేదు కనీసం ఇస్తామన్న నిరుద్యోగ భృతిఊసే ఎత్తడంలేదు అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువతకు ఇస్తామన్న హామీలు ఇవ్వకుండా మోసం చేస్తుంది అన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా కార్యదర్శి రాకేష్ కుటుబ శివయ్య రవీంద్ర రాజ పాల్గొన్నారు.

## ఆలదపల్లిలో ఘనంగా హారతి ఉత్సవాల వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 23: మండల పరిధిలోని అలదపల్లి గ్రామంలో శనివారం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామి హారతి ఉత్సవాల వేడుకలను గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారు జామున అర్చకులు అభిషేకం తైలాభిషేకం నవగ్రహ పూజా హెూమాది కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను నిర్వహించి ప్రధాన వీధుల గుండా ముఖ్యమైన దేవాలయాల వద్ద విశేష పూజలు అనంతరం శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం విచ్చేసి స్వామివారికి ప్రదక్షిణ నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ బార్ల లైసెన్స్ దారులకు 6 సులభ వాయిదాలు

### - డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: డివిజన్ లోని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ పరిధిలోగల బార్ల లైసెన్సు దారులు ఆరు సులభ వాయుదాలలో లైసెన్సు రుసుమును చెల్లించవచ్చని అనంతపురం ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈ సంధర్భంగా వారు పట్టణం లో కళ్యాణదుర్గం ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ లో నూతన బార్లాకి సంబంధించిన విషయాలని పాత బార్ల లైసెన్సు దారులకు ఎ 4 షాప్ లైసెన్సు దారులకు కొత్తగా బార్లకి వేయదలచిన అశావహులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం లో బార్ల లైసెన్సు కొరకు పలు విషయాలు, రుసుము సంబందించిన వివరాలు తెలియచేసారు. ఇంతకు మునుపు బిడ్డింగ్ పద్దతిలో ఉండేదని, కానీ నేడు ప్రభుత్వ ఆదేశాల మేరకు లాటరీ పద్దతిలో రావడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా అదనగా 3 గంటలు అనగా ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు సమయం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కళ్యాణదుర్గం కి సంబంధించినా ఒక్క బారు మునిసిపాలిటీకి మూడు కిలోమీటర్ల లోపు పెట్టుకొనే అవకాశం రావడం జరిగిందని తెలిపారు. ప్రతి బార్ అప్లికేషన్ కు రూ.500000 లు, ఒక సంవత్సరం కు గాను 35 లక్షలు గా లైసెన్సుఫీజు చెల్లించాలని తెలిపారు. ఈనెల 26 వ తేదీ లోపల దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అనంతపురము వారు, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, అనంతపురం వారు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏలో పచ్చదనం పరిఢవిల్లాలి..

### - ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూఏలో పచ్చదనం పరిడవిల్లాలని ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఎగ్జామినేషన్ విభాగంలో డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషణ్ ఆచార్య ఎ.పి. శివకుమార్ అద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. జేఎన్టీయూఏ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, ఎగ్జామినేషన్ విభాగంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఆదేశానుసారం డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎ.పి. శివకుమార్ అద్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా డి.ఈ. మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని బాధ్యతగా పెంచాలని తెలిపారు. అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. . ఈ సందర్బంగా ఎగ్జామినేషన్ విభాగంలో 100 మొక్కలను నాటారు. ఈ సందర్బంగా సి.ఈ. మాట్లాడుతూ వెనుక బడిన అనంతపుము లాంటి ప్రాంతములో కరువును పూర్తిగా రుపుమాపలంటే వీలు అయినంత ఎక్కువ చెట్లు పెంచి పచ్చదనాన్ని పెపొందిన్చినప్పుడే సంపూర్ణంగా వర్షాలు పడతాయని అప్పుడు ఈ ప్రాంతం పూర్తిగా మారుతుందని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని కావున ప్రతి విధ్యార్థి ఒక చెట్టును పెంచాలని తెలిపారు. వీలయినంత ఎక్కువ చెట్లు పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కంట్రోలర్స్ డాక్టర్ శంకర శేఖర్ రాజు, డాక్టర్ అంకారావు మొగిలి, డాక్టర్ శ్రీధర్, శివ శంకర్ గౌడ్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా డిఎస్సిలో 19వ ర్యాంకు సాధించిన హరికృష్ణ..



గుడిబండ,మేజర్ న్యూస్: మండల పరిధిలోని కుంబర నాగేపల్లి గ్రామానికి చెందిన వైకుంటప్ప , నాగమ్మ దంపతుల కుమారుడు హరి కృష్ణ ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 లో స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ విభాగంలో 19 ర్యాంక్ తో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం తో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ, గత..2018 లో ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ లో స్వల్ప మార్కులతో ఉద్యోగం కోల్పోవడం జరిగిందని, అంతటితో ఆగిపోక తన అపజయాన్ని ఒక మెట్టు మలచుకుని శ్రీకృష్ణదేవరాయ యూని వర్సిటీలో వుంటూ, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో 7 సంవత్సరాల కష్టం తర్వాత ప్రభుత్వ ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని హరికృష్ణ తెలిపారు.

## డ్రైవర్లు కండక్టర్లకు డబుల్ బొనాంజా..

**మొదటి పేజీ తరువాయి**

మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేయడంతో డ్రైవర్లు కండక్టర్లకు డబుల్ డ్యూటీలు చేయాల్సి వస్తోంది. అందుకే వారికిచ్చే డబుల్ డ్యూటీ డబ్బులు పెంచారు. డ్రైవర్లకు రూ .1000 కండక్టర్లకు రూ.900 ఇస్తారు. ఆన్ కాల్ డ్రైవర్లకు కూడా డబ్బులు పెంచారు. ఆర్టీసీ రెగ్యులర్ డ్రైవర్లకు డబుల్ డ్యూటీ చేస్తే ఇంతకు మునుపు రూ.800 ఇచ్చేవారు. కండక్టర్లకు రూ 700 ఇచ్చేవారు. ఇప్పుడు డ్రైవర్లకు రూ.1000 కండక్టర్లకు రూ.900 ఇస్తారు. ఆన్ కాల్ డ్రైవర్లకు రోజుకు 800 ఉండగా ఇప్పుడు రూ.1000 కి పెంచారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళల ఉచిత ప్రయాణ పథకం ఏ బస్సులో అందుబాటులో ఉందో తెలిపేందుకు ఆర్టీసీ అధికారులు స్టిక్కర్లు అతికించడానికి సన్నద్ధమయ్యారు. దీనివల్ల మహిళలు గందరగోళానికి గురి కాకుండా ఉంటారు. ఏ బస్సు ఎక్కాలో సులువుగా తెలిసేలా చర్యలు చేపట్టనున్నారు. ఆకుపచ్చ రంగులో ఉండే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సులు ఉచిత ప్రయాణానికి అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్ప్రెస్ బస్సులో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుంది. నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్ బస్సుల్లో టికెట్ తీసుకోవాలి. ఈ మూడు బస్సులు ఒకేలా ఉండడంతో మహిళలు కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఉచిత ప్రయాణం ఉన్న బస్సులపై స్టిక్కర్లు అంటిస్తే ఎటువంటి ఇబ్బంది కరంగా ఉండదని మహిళల సైతం విజ్ఞప్తులు చేస్తున్నారు.

**ఈ బస్సుల్లోనే మహిళలకు ప్రయాణం....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, సిటీ ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ బస్సుల్లో రాష్ట్రమంతట ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అయితే నాన్ స్టాప్ సర్వీసులు, అంతరాష్ట్ర సర్వీసులు, కాంట్రాక్టు బస్సులు, ప్యాకేజీ టూర్స్, సప్తగిరి ఎక్స్ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్ ఏసీ బస్సులలో మాత్రం పూర్తిగా ప్రయాణ సౌకర్యం లేదని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది.

**శ్రీసత్యసాయిజిల్లాలో 350 బస్సులు అందుబాటులో...**

ప్రస్తుతం సత్య సాయి జిల్లాలో 350 దాకా ఆర్టీసీ బస్సులు ఉన్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. వాటిలో మహిళలకు ఉచిత రవాణా ఉపయోగించే పల్లె వెలుగు బస్సులు 175 దాకా అల్ట్రా పల్లె వెలుగు బస్సులు 20, ఎక్స్ ప్రెస్ సర్వీసులు 80 దాకా అందుబాటులో ఉన్నాయి. అంటే ఆర్టీసీ చెందిన మొత్తం బస్సులలో దాదాపు 80 శాతం బస్సులు మహిళల కు ఉచిత ప్రయాణ స్కీం కొరకు కేటాయించడం గమనార్హం.

## జిల్లా సీనియర్ మహిళ సాఫ్ట్‌బాల్ ఎంపికలకు రంగం సిద్ధం

### - 25న ఆర్డిటి స్టేడియంలో ఎంపిక ప్రక్రియ

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : గత కొన్నాళ్లుగా శిక్షణ పొందుతున్న మహిళ సాఫ్ట్బాల్ క్రీడాకారుని లకు శుభవార్త. జిల్లా సీనియర్ మహిళ సాఫ్ట్బాల్ ఎంపికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 25వ తేదీన ఆర్డిటి స్టేడియం లో ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షురాలు గాయత్రి జిల్లా కార్యదర్శి గంగమ్మ తెలిపారు. ఈ శిబిరంలో ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి లోని లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో ఆగస్టు 30, 31 తేదీల్లో జరగనున్న ఏపీ రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి లడ్డు పడిపూజ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం బెంగళూరు హైవే లో వెలసిన శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమంలో శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, లడ్డు పడిపూజ కార్యక్రమం అనంతరం మహా మంగళహారతి ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో అరవింద్, దేవరాజు మల్లికార్జున ప్రసాద్ లక్ష్మీనారాయణ భాను కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మెగా డీయస్‌సి 2025 అభ్యర్థులకు సూచనలు..

### - 25న సర్టిఫికెట్ల వెరిఫికేషన్

### - నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పిస్తే క్రిమినల్ చర్యలు

### - జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే ఉపాధ్యాయుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించిన మెగా డీ.యస్.సి-2005 అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన ఈనెల 25న శ్రీ బాలాజీ పీజీ కాలేజ్, ఎంబీఏ బ్లాక్, ఆలమూరు రోడ్డు, అనంతపురంలో నిర్వహించుటకు అధికారులు నిర్ణయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు. శనివారం బాలాజీ పిజీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాచారము అందుకున్న అభ్యర్థులు వారికి కేటాయించిన టీముల వారీగా పరిశీలన నిమిత్తం బాలాజీ పీజీ కళాశాలలో హాజరు కావాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వారి వారి లాగిన్ లో సంబంధిత వెబ్సైటు ద్వారా ఇంటిమేషన్ లెటర్ ను డౌన్లోడ్ చేసుకొని అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు 5 పాస్ పోర్టు ఫోటోలతో పరిశీలనకు హాజరుకావడానికి ముందే తప్పనిసరిగా సర్టిఫికెట్లను వెబ్సైట్లో అప్లోడ్ చేసుకుని పరిశీలన సమయములో సంబంధిత పత్రాలన్నీ ( అటేస్టేడ్ 3 సెట్స్) ఒక ఫోల్డర్ లో భద్రపరిచి ఫోల్డర్ పైన హాల్ టికెట్ నెంబరు పేరు రాసి సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా విద్యాశాఖ, రెవెన్యూ అధికారులు దాదాపుగా 50 మంది 16 టీములు వెరిఫికేషన్ సభ్యులతో పరిశీలనకు సిద్ధమవుతున్నారు. అభ్యర్థుల వయస్సు, అర్హతలకు సంబంధించిన అన్ని రకములు సర్టిఫికెట్స్ తో పాటు అవసరమైన ఒరిజినల్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని డిఇఓ సూచించారు. ఎవరైనా అభ్యర్థులు నకలీ/ తప్పుడు దృవపత్రాలు సమర్పించినారని వెరిఫికేషన్ లో గమనిస్తే సదరు అభ్యర్థుల పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని డిఇఓ ప్రసాద్ బాబు స్పష్టం చేశారు.

## వినాయక చవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### - సమావేశంలో పట్టణ సీఐ నగేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు



మడకశిర మేజర్ న్యూస్ : నగర పంచాయతీ పరిధిలో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాలు సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతికగా నిలవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నగేష్ తెలిపారు. స్థానిక పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ వద్ద శనివారం మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ నగేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వినాయక చవితి ఉత్సవాన్ని 11 రోజులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎటువంటి అపస్మృతులకు చోటు ఇవ్వకుండ పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు మాట్లాడుతూ, ఎంతోకాలంగా పట్టణంలో ప్రశాంతంగా వినాయక విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు నిర్వహిస్తున్నారన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ, వినాయక ప్రతిమను స్థాపించే ప్రతి ఒక్కరు నగర పంచాయతీ వారి అనుమతి తప్పనిసరి తీసుకుని నగర పంచాయతీ సిబ్బందికి అన్ని రకాలుగా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి విజయ్ కుమార్, పెద్ద ఎత్తున వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ మూన్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

### - ముఖ్య అతిథులుగా హాజరైన బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్

### - విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణం లో మెలగాలి - విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలి

### - ఇంజనీర్లు, డాక్టర్లు, వివిధ రంగాల్లో రాణించే విధంగా చేయడమే విద్యాసంస్థల లక్ష్యం

**కదిరి మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో కుటాగుళ్ల వద్ద ఉన్న బ్లూ మూన్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు సందడి సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాసంస్థల అధినేత ఎం శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణను అలవర్చుకొని కళాశాల తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మనసుపెట్టి చదివితే సునాయాసంగా లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. ఇంజనీర్లు, డాక్టర్లు వివిధ రంగాల్లో రాణించే విధంగా చేయడమే తమ విద్యాసంస్థల లక్ష్యం అని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యతోపాటు క్రీడల పోటీలలో రాణించే విధంగా తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు.



విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాపరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అందుకు తగిన చర్యలు తీసుకునే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. అనంతరం శివశంకర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసంచి అందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శివ శంకర్‌ని కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏకు 6 ఐఎస్ఓ సర్టిఫికేషన్స్..

### -నాణ్యతా ప్రమాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది.. ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన్ రావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో శనివారం ఇంటర్నేషనల్ ఆర్గనైజషన్ ఫర్ స్టాండర్డైజేషన్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎస్ ఓ బృందం సభ్యులు యూనివర్సిటీ లోని అన్ని విభాగాలను, ఇంజినీరింగ్ కళాశాల, ఓ టీ పి ఆర్ ఐ లో అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి తమ సూచనలను, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయానికి 6 నాణ్యత ప్రమాణాల ఐ ఎస్ ఓ సర్టిఫికెట్స్ రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ నాణ్యత ప్రమాణాలను కాపాడుకోవాల్సిన అవసరం మన అందరిపైన ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆలపాటి శివయ్య హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు మాట్లాడుతూ.. జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం నాణ్యత ప్రమాణాలను పాటిస్తోందని కితాబు ఇచ్చారు. మరిన్ని నాణ్యమైన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడానికి తగు సూచనలను, సలహాలను ఇవ్వడం జరిగినదని తెలిపారు. మా సంస్థ ఇంటర్నేషనల్ అక్రిడియేషన్ సిస్టం కి అనుబంధం అని తెలిపారు.

ఈ సందర్భంగా ఎ. శివయ్య చేతులమీదగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్



రెడ్డి కి సర్టిఫికేషన్ పత్రాలను అందజేశారు. ఇందుకు సహకరించిన ఐ క్యు ఏ సి డైరెక్టర్ ఆచార్య ఆర్. పద్మ సువర్ణ, కోఆర్డినేటర్లు ఆచార్య టి. నారాయణ రెడ్డి, ఆచార్య దిలీప్ కుమార్ కి ప్రేత్యేక అభినందలు తెలుపుతూ.. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య జి. వి. సుబ్బారెడ్డి, ఎంబీఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, హెచ్ ఓ డి లు, అన్ని విభాగాల డైరెక్టర్లకు డిఆర్, ఏ ఆర్ లకు ఈ సర్టిఫికెట్స్ రావడానికి సహకరించిన భోధన, భోధనేతర సిబ్బంది అందరికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య , ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎం. దేవన్న ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ముందు ముందు ఇదే విధమైన పని విధానంతో యూనివర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఐ ఎస్ ఓ ఆడిట్ నుంచి మౌనిక, ఉమాదేవి, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, డి ఆర్ లు, ఏఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డీఎస్సీ కోచింగ్ ద్వారా దాదాపుగా 50 మందికి ఉపాధ్యాయ పోస్టులు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన నూతన డీఎస్సీ ఉపాధ్యాయులు.



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు తన సొంత నిధులతో దాదాపుగా 50 లక్షలతో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు సంబంధించిన నిరుద్యోగులు దాదాపుగా 50 మంది పైచిలుకు మెగా డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయ పోస్టులు కు అర్హత సాధించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని నిరుద్యోగులకు భోజన వసతులతో పాటు 50 లక్షల ప్యాకేజీ తో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఏర్పాటుచేసి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ వదిలిన జాబితాలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి 50 మంది ఉపాధ్యాయుల అర్హత సాధించినట్లు తెలిసింది. ఉచిత కోచింగ్ సెంటర్ 50 కుటుంబాలకు ఆశ్రయాన్ని కల్పించినట్టు నిరుద్యోగులు హర్షం వ్యక్తపరిచారు.

## ఫర్టిలైజర్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

అనంతపురం రూరల్ మేజర్: నగరంలోని పాత ఊరులో ఉన్న పలు ఫర్టిలైజర్స్ షాపులలో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వాసు , మండల వ్యవసాయ అధికారి శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాపులో ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయాలు, నిల్వలు పరిశీలించారు. నిబంధనల మేరకే ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరుపుతున్నారా లేదా అని ఆరా తీశారు. విజేత గడ్డి మందు అయినా గ్లైకోస్సేడ్ 41 ఎస్ఎల్ మందు 22లీ " రూ 17,560 నిల్వచేసిన మందును సీజ్ చేసినట్లు వ్యవసాయ అధికారి వెంకట కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ , వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# దేశంలో ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరానికే!

**అమరావతి రాజధానిపై తప్పుడు ప్రచారం చేస్తే ప్రసక్తే ఉండదు**
**ధర్మవరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ ఏకైక లక్ష్యం**
**- మంత్రి సత్యకుమార్ యాదవ్.**





**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో అన్ని వసతులు కల్పించ బోతున్నామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ధర్మవరం పట్టణంలోని రామ్‌నగర్ ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, తో కలసి మంత్రి సత్య కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం 15వ ఆర్థిక సంఘం నిధులతో, సుమారు 122.87 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబోయే ఈ పనుల్లో రోడ్ల నిర్మాణం, డ్రైన్ల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్ అమరిక, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటి ప్రధాన అంశాలు ఉన్నాయి. అలాగే అమృత్ 2.0 మరియు అమృత్ ఫేజ్- పథకాల కింద కోట్ల రూపాయలతో పెద్ద స్థాయి తాగునీటి నిల్వ ట్యాంకులు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగిస్తూ రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్ వంటి మౌలిక సదుపాయాలు ప్రజల దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ పరిధిలో ఏర్పాటు చేయనున్న మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్కు సంబంధించిన స్థలాన్ని వ్యవసాయ శాఖ నుండి జౌళి శాఖకు ఇప్పటికే బదిలీ చేశామనీ త్వరలోనే ఢిల్లీ నుండి ఒక ప్రత్యేక బృందం వచ్చి ఆ స్థలాన్ని పరిశీలించి, టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల 22,000 మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. దేశంలో ఈ ఏడాది మంజూరైన ఏకైక హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరంకు చెందినదే కావడం గర్వకారణం. అర్హులైన ప్రతి ఒక్కరికి రీ-వెరిఫికేషన్ చేసి, ఎలాంటి అన్యాయం జరగకుండా పెన్షన్ అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఈ.ఈ. సాయి కృష్ణ, డి.డి. వీరేష్, ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ భాస్కర్, సచివాలయం సిబ్బంది, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జింకా రామాంజనేయులు, టిడిపి నాయకులు సందా రాఘవ, టిడిపి వార్డు ఇంచార్జ్ కేతా శ్రీనివాస్, శ్యామ రావు, మైనార్టీ నాయకులు నబిరసూల్, పోతుకుంట రాజు, జనసేన నాయకుల బెస్త శ్రీనివాసులు, మహాలక్ష్మి, వరలక్ష్మి, విజయలక్ష్మి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల సమస్యపై సమగ్ర చర్యలు చేపడుతున్నాం

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**





**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ శనివారం ధర్మవరం పట్టణంలో ఏర్పాటు చేసిన జంతు జనన నియంత్రణ కుక్కల స్టెరిలైజేషన్ కేంద్రం ను దానికి సీఐ రెడ్డప్పతో కలిసి ఘనంగా ప్రారంభించారు. పట్టణంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడడానికి ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని మంత్రి తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కేంద్రంలోని శస్త్రచికిత్స గదులు, వ్యాక్సినేషన్ సదుపాయాలు, అవసరమైన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో వీధి కుక్కల సమస్య తీవ్రంగా పెరిగిపోతోంది. ప్రజల నుండి నాకు వచ్చిన వివరాల ప్రకారం దాదాపు 2,950కి పైగా వీధి కుక్కలు పట్టణంలో సంచరిస్తున్నాయి. చిన్నారులపై దాడులు, కరవడం, రాత్రిపూట నివాస ప్రాంతాల్లో ఇబ్బందులు, రకరకాల ఆరోగ్య సమస్యలు తరచుగా మన దృష్టికి వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి, పట్టణ ప్రజల భద్రత కోసం సమగ్ర చర్యలు ప్రారంభించిందన్నారు. రాబోయే నెలల్లో వీధి కుక్కల సంఖ్యను గణనీయంగా తగ్గించడం సాధ్యమవుతుంది, అని మంత్రి తెలిపారు. అలాగే పట్టణ ప్రజలకు ఆయన అవగాహన కల్పిస్తూ, వీధి కుక్కల నియంత్రణలో ప్రభుత్వం చేసే ప్రయత్నాలు ఫలప్రదంగా ఉండాలంటే స్థానిక ప్రజల సహకారం అత్యంత అవసరం. పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైంది. పౌరులు కూడా కలిసికట్టుగా పనిచేస్తే, ధర్మవరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చడం సాధ్యమవుతుంది అని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**- అనంతపురము ఆర్డీఓ కేశవ నాయుడు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని అనంతపురం ఆర్ డిఓ కేశవ నాయుడు పేర్కొన్నారు. శనివారం అనంతపురం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అర్హత లేని డాక్టర్లు వైద్యం అందించడం ద్వారా కూడా మరణాలు జరగడానికి కారణం అవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరిపై సరైన శిక్షలు వేయాలని, హాస్పిటల్స్ పర్యవేక్షణ కూడా సంబంధిత అధికారులు చేయాలని ఇంకెప్పుడు మరణాలు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా గుట్టుచప్పుడు కాకుండా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని కూడా అరికట్టాలంటే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న టీనేజ్ ప్రెగ్నెన్సీ ఉన్న తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేయాలని, తద్వారా తల్లిదండ్రులు చైతన్యవంతులు అవుతారన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి మాట్లాడుతూ అర్హత గల గైనకాలజిస్ట్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం వారికి మాత్రం డ్రగ్స్ ఇవ్వాలని, అలా కాకుండా అడిగిన వారికి అందరికీ మందులు ఇచ్చిన చో అట్టి మెడికల్ స్టోర్ యాజమాన్యముపై వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారాని హెచ్చరించారు. ఎన్జీవో ప్రెసిడెంట్ భానుజ బాల్య వివాహ రహిత భారతదేశం,, ఆడపిల్లగా నాకు బతికే హక్కు ఉంది అనే గోడ పత్రికలను ఆర్డీఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్, సి.రుసేంద్రబాబు, ఏపీపి తరపున ఎం.నాగేశ్వరి, ఆర్డిటి మెడికల్ డైరెక్టర్ డా.దుర్గేష్, పీడియాట్రిక్స్ హెచ్వోడి, డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ హెచ్ఓడి, డాక్టర్, ప్రతిభా స్రవంతి, పెత్తలాజిస్ట్ హెచ్ఓడి, డాక్టర్, దీప్తి, ఎన్జీవో %డ% రెడ్స్ సి.బానుజ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, జి.మాధవి. యల్సిపిఓ సంధ్యారాణి, డెమో ఎం.త్యాగరాజ్, వెంకటేష్, కిరణ్ కుమార్, మానిటరింగ్ కన్సలెంట్ ఆశరాణి, పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల యువకులకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

**- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ ఉచిత శిక్షణకు జిల్లాలోని షెడ్యూల్ కులాల యువతీ యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం పదిమంది అభ్యర్థులను ఉచిత శిక్షణకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేయబడుతుందని, ఇందులో ఐదు మంది పురుషులు, ఐదు మంది మహిళలు ఉంటారన్నారు. దరఖాస్తు చేసుకునే షటిల్ కులాల యువకులకు అర్హతలుయువతి, యువకులకు 20 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు వయస్సు ఉండాలని, మెడికల్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని, అభ్యర్థికి ఒక సంవత్సరం కాల పరిమితి లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఉండాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులం సర్టిఫికేట్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. హెవీ మోటార్ లైసెన్స్ ఎల్ ఎల్ ఆర్ కోసం రూ.211లు, డ్రైవింగ్ లైసెన్స్ కోసం రూ.1,000 అభ్యర్థి చెల్లించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు నమూనాలు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో లభిస్తాయని, ఆసక్తిగల యువతీ యువకులు ఈనెల 27 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులను కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ ఆమోదంతో శిక్షణకు ఏపీఎస్ఆర్టీసీ అనంతపురం డిపో మేనేజర్ ఆధ్వర్యంలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ కు శిక్షణ ఇచ్చి.... శిక్షణ పూర్తి అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్ అందజేయబడుతుందని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తెలిపారు.

# చెరువులకు నీరు ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

**ఎంపీపీ ఆదినారాయణ యాదవ్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొన్న ముదిగుబ్బ మండ లంలో అన్ని చెరువు లకు హంద్రీనీవా ద్వారా సాగునీరు అందించడానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర వైద్యా విద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు, ఆశీస్సు లు అనుమతులు ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి మండల రైతాంగం, ప్రజా ప్రతినిధుల తరపున కృతజ్ఞతలు తెలు పుతున్నట్లు శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో నిర్వహించిన సర్వసభ్య సమా వేశంలో ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆ దినారాయణ యాదవ్ మాట్లా డుతూ మండల రైతాంగానికి సాగునీరు, దాహార్తి తీర్చడానికి హంద్రీనీవా కాలువ ద్వారా ఐదు గేట్లు ఏర్పాటు చేసి చెరువులకు నీరు అందించడానికి ప్రణాళిక రూపొందించి శుక్రవారం జలహారతి నిర్వహించి 12 చెరువులకు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. చెరువులకు చాలినం త మేర సాగునీరు లభించడంతో ఆయకట్టు స్థిరీకరణ పొంది వందలాది రైతు కుటుంబాలు, వేలాది రైతు కూలీల కు జీవనోపాధి లభిస్తుం దన్నారు. మండలాన్ని సస్యశ్యామల చేయ డానికి కృషి చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు, ఆశీస్సు లు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం నిర్వ హించిన సర్వసభ్య సమావేశంలో పలు వురు ప్రజాప్రతి నిధులు సివిల్ సప్లై విభాగం పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు, స్థానిక గోడౌన్ నుండి డీలర్లకు అంది బియ్యము నిత్యవసర సరుకులు తక్కువతూ కాలతో ఇస్తున్నారని, అలాగే తోక దుకాణా లలో లబ్ధిదారులకు తక్కువతూకాలతో సరుకులు ఇస్తున్నా రని వారి ఫిర్యాదు చేశారు. ఇటువంటి ముందస్తు సమా చారం ఇవ్వకుండా మండల కేంద్రంలో చేపట్టిన మురుగు కాలువ నిర్మాణం కారణంగా ప్రవేట్ కొళాయిలు, ప్రధాన పైపులైన్లు దెబ్బతింటు న్నాయని తమకు ముందస్తు సమాచా రం ఇచ్చిన ప్రత్యా మ్నాయ చర్యలు చేపడతామని ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ లక్ష్మీదేవి చంద్ర యుడు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాల ముని, జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, ఎంపీడీవో నసీమా, ఈవో ఆడి దివాకర్, వితశాఖల అధికారులు, ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-మండల ఎస్సీ సెల్ నాయకులు ముత్యాలప్ప, నరేష్**





**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో నేడు నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మండల ప్రజలు, దళిత సంఘాలు నాయకులు విజయవంతం చేయండి అని మండల ఎస్సీ సెల్ నాయకులు పాలచర్ల ముత్యాలప్ప ,గంజి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాస్థాపనకు ఎమ్మెల్యే పరిటాల సునీత ,పరిటాల శ్రీరామ్ సహకారంతో ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోందని వీరందరికీ ఎస్సీ సెల్ నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నామని తెలిపారు మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.

# బుల్లసముద్రం ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం బుల్ల సముద్రం గవర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా రోబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా..ప్రజలు మట్టి వినాయకునులనే పూజించాలని మట్టి వినాయకుల గురించి పర్యావరణం గురించి మరిన్ని విషయాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం వారి చేత మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించడం జరిగినది.ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి గుండుమల చంద్రప్ప ముఖ్యఅతిథిగా విచ్చే శారు. ఈ కార్యక్రమంలో బుల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు. కె.విశ్వనాథ్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కమిటీ చైర్మన్ కిష్టప్ప,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోత్సాహక సన్మానం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల లో గత సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన షేక్. సుభహన్ కుమార్తె షేక్. సాదికాను రాయ చోటి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహు మతులు అందిం చారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలవరించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థిని అభినందించారు.

# ఆలయ హుండీ చోరీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గీతమందిరం ఆలయంలో ఉన్న హుండిని గుర్తు తెలి యని వ్యక్తులు పగల గొట్టి అందులో ఉన్న 20 వేలు నగదును దోచుకెళ్లారని ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం పోలీసులు ఆలయ పరిసరాలను పోలీ సులు పరిశీలించారు. దేవాలయాల వద్ద రాత్రి సమయంలో పోలీసులు బీటు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

# భక్తులతో పోటెత్తిన పాలపాటిదిన్నె



నల్లచెరువు, మేజర్ న్యూస్ : శ్రావణ మాస 5వ శనివారం సందర్భంగా పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉద యం నుండి ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషే కాలు, ఆకు పూజ, పండితుల మంత్రాల ఉచ్చరణ, ధూప దీప నైవేద్యాల సమర్పణ. అనంతరం భక్తా దులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు.వివిధ రాష్ట్రాల నుండి భక్తాదులు విచ్చేసి మొక్కుబడులు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందు కున్నారు. ఆలయ అభివృద్ధి, అన్నదానం కొరకుదాతలు విరా ళాలు అందజేశారు. ఆలయకమిటీ ఆధ్వ ర్యంలో భక్తాదులకు ఇటువంటిఅసౌకర్యాలు కలగకుండా చూసుకున్నారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి.

# స్వచ్ఛ మండలంగా పుట్టపర్తిని తీర్చిదిద్దాలి



పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ :పుట్టపర్తి మండలాన్ని స్వచ్ఛ మండలం గా తీర్చిదిద్దాలని అందు కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. శని వారం ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, ఈ ఓ ఆర్డి ఇందిరబాల, ఆధ్వర్యంలో పెదపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా బస్టాండ్ ఆవరణంలో మాన వహారం నిర్వహిం చారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిం చాలని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దా లని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకా లంలో కలిగే అనా రోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై మన చుట్టు పక్కల ఉన్న వారికి అవగాహన కల్పిం చారు. గ్రామంలోనూ ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణంలో శు భ్రత పరిశుభ్రత పాటించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో చెత్త వేయాలని ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీవో

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాల పరిశు భ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎంపీడీవో రఘునాథ్ గుప్తా అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద కార్యక్రమంలో భాగం గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థు లచే బస్టాండు కూడలి వరకు అవ గాహన ర్యాలీ నిర్వహించి, కూ డలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ మనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా అవగాహనతో ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చెత్తతో సంపద కేంద్రాలను వినియోగించుకోవాలని, ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులు ప్రజల ఇంటి వద్ద నుండి చెత్తను సేకరించి చెత్త తో సంపద కేంద్రాలకు తరలించి ఆ కేంద్రంలో చెత్తను వేరుచేసి పంచాయతీల అభివృద్ధికితోడ్పాటు ఇవ్వాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత ధ్యేయంగా కృషి చేయాలన్నారు. అనంతరం




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పరిసరాలను పరిశీ లించి విద్యార్థినీ యులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ పంచరత్నమ్మ, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, తహసిల్దార్ జమాను ల్లా ఖాన్, ఎంఈఓ తిరుపాల్ నాయక్, కార్యదర్శి నరేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కవిత, ఏవో రామ కృష్ణ, విశ్వ, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధులపై అవగాహన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల స్థాయి అధి కారులతో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహిం చారు. వైద్యాధికారి అలేఖ్య మాట్లాడుతూ మండలంలోని ఆశా కార్యకర్తలు ఇంటింటికి సర్వే చేసి జ్వరపు కేసులు నమోదైతే ఏఎన్ఎమ్ కు సచివాలయం కార్యదర్శి ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేయాలని ప్రతి ఇంటిలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలన్నారు. జ్వరాలు వస్తే ఆల స్యం చేయకుండా వైద్యులను సంప్రదిం చాలన్నారు.ఎంపీడీవో రఘునాథ్ గుప్తా మాట్లాడుతూ ఎక్కడైనా శానిటేషన్ బాగులేకపోతే పైపు లీకేజీలు ఉన్నచో వాటిని పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శులకు తెలియజేశారు. సిహెచ్ఓ రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆశ కార్యకర్త ఏఎన్ఎంలు ఎంఎ ల్హెచ్పిలు ప్రతిరోజు ఇంటింటికి ఫీవర్ సర్వే మరియు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు తప్ప నిసరిగా నిర్వహిం చాలని తెలియ జేశారు. ప్రతి ఇంటిలో ఫ్రైడే ఫ్రైడే చేస్తూ దోమ లార్వాలను నిర్మూలించాలని చెప్పారు. దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వేసు కోవాలన్నారు. మలేరియా యూనిట్ అధికారి రామాంజులు మాట్లాడు తూ దోమలను నిర్మూలించడానికి ఫాగింగ్ చేయడానికి మలా థియాన్ ద్రావణాన్ని కార్యదర్శులకు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం కేసులు నమోదైన గ్రామాలలో ఫాగింగ్ చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్ నాయక్, పీహెచ్ఎన్ భారతి, సూపర్వైజర్ సుధాకర్, రెడ్డమ్మ, వెలుగు రమణప్ప, పంచాయతీ కార్య దర్శులు, ఆశా కార్యకర్తలు ,ఫార్మసిస్ట్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో.. కార్యక్రమంపై అవగాహన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని విజ్ఞాన్ స్కూల్, కళా శాల, జీవన జ్యోతి ఇంగ్లీషు మీడియం హై స్కూల్ల నందు శనివారం పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, ఈగల్ నోడల్ ఆఫీసర్ గోపినాథ్ రెడ్డి , ఈగల్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరిలు డ్రగ్స్ నివారణ చర్యలలో భాగంగా కాలేజీ విద్యా ర్థిని, విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో నల్లమాడ శక్తి టీం సభ్యులు వెంకట రమణ, హెడ్ కానిస్టేబుల్ చందన, మహిళా కానిస్టేబుల్, సంబందిత స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ లు , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్ఐవిపై అవగాహన

అమడగూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ఎయిడ్స్ నియం త్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, జన జాగృతి కదిరి స్వచ్ఛం ద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగం గా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యా పించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వివరించారు. హెచ్.ఐ.వి/ ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధు లు , చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగం ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఏ ఆర్ టి మందు లు ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, చెడు వ్యస నాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.జన జాగృతి కదిరి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, ఓ ఆర్ డబ్ల్యు ఎస్ శిల్ప, ప్రధానోపా ధ్యాయులు లక్ష్మీ నరసింహులు, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నిషేధంలో అందరూ భాగస్వాములు కావాలి : ఎంపీడీవో



తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రతి ష్టాత్మక కార్యక్రమం "స్వచ్ఛ ఆంధ్ర" లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లో అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అధికారులతో పాటు స్థానిక ప్రజలు, విద్యార్థులతో శనివారం ప్రధాన వీధులలో శుభ్రతపై చైతన్యం కల్పించే ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో రామా నాయక్ మాట్లాడుతూ పర్యావరణ కాలు ష్యానికి ప్లాస్టిక్ ప్రధాన కారణమని, దానిని వాడకూడదని ప్రజలు నిశ్చయిం చుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ధర్మరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఉపాధ్యాయులు రెడ్డప్ప, సెక్రెటరీలు మోహన్ రెడ్డి, విజయేంద్రప్రసాద్, మోహన్, దశరథ్, ముసల్ రెడ్డి, మోహన్ రెడ్డి, నాయకులు సోంపాలెం నాగ భూషణం, పులికంటి నరసింహులు, రవి పులి మహేష్ , వైద్య సిబ్బంది అక్కా యమ్మ, ధనలక్ష్మి, రేవతి, అలివేలమ్మ, ఆరోగ్య,ఆశ, అంగ న్వాడి కార్యకర్తలు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం



అగళి మేజర్ న్యూస్:అగళి తాసిల్దార్ సుబ్బా రావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ రావులకు ఉత్తమ అవార్డులు పొందడంతో మం డలంలోని దండోరా నాయకులు శనివారం తాసిల్దార్ కార్యాలయంలో పూలదండలు వేసి శాలువా తొప్పి ఘనంగా సన్మానించారు. 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెనుగొండలో ఆర్డిఓ ఆనంద్ కుమార్ చేతుల మీదుగాఉత్తమ తాసిల్దార్ గా సుబ్బారావు, ఉత్తమరెవిన్యూ ఇన్స్పెక్టర్ గా చంద్రశేఖర రావులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని దండోరా నాయకులు వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దళిత నాయకులు డీలర్ కాంతరాజు, దళిత నాయకుడు ఈరన్న,డ్రైవర్ కృష్ణ, హనుమంతరాయప్ప, నిజిలింగప్ప,భోజరాజు తదితరులు పాల్గొన్నారు

### ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో

# మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు

### - ప్రజల యోగక్షేమాలే మా లక్ష్యం - మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఉదయం ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు, బీజేపీ కార్యకర్తలు, ప్రజలతో కలిసి మమేకమయ్యారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల యోగక్షేమాలను నేరుగా తెలుసుకోవడం నాకు ఎల్లప్పుడూ సంతోషాన్ని కలిగిస్తుంది అని మంత్రి పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి స్థానిక ప్రజలతో, నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగారు. అనంతరం స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రయాణిస్తున్న మహిళలు, పాఠశాల, కళాశాలల విద్యార్థినులతో మమేకమయ్యారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం తమ జీవితాల్లో ఎలా మార్పు తెచ్చిందనే విషయాన్ని



మహిళలు మంత్రి తో పంచుకున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం అందించడం వల్ల మా జీవన విధానం చాలా సులభతరం అయింది. ఇది మా కుటుంబ ఆర్థిక పరిస్థితికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మా పిల్లల చదువుకు కూడా ఎంతో తోడ్పడుతోంది. ఈ సదుపాయం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు తమ చదువులో ఈ పథకం ఎంతగానో సహకరిస్తోందని పేర్కొన్నారు. తర్వాత మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పరిశుభ్రత మరియు శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ని అడిగి, శానిటేషన్ పనులు సక్రమంగా జరుగుతున్నాయా? ఎలాంటి లోపాలు ఉన్నాయా? అని వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే వెంటనే సరిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండలం అధ్యక్షులు చంద్ర, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, పోతుకుంట రాజు, గంగాధర, చిట్టా రమణ, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# స్వచ్ఛ శ్రీసత్యసాయి జిల్లాగా తీర్చిదిద్దండి : జిల్లా కలెక్టర్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ శ్రీసత్యసాయి జిల్లా గా తీర్చిదిద్దడా నికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా స్థానిక సత్యమ్మ గుడి సమీపంలో ఉన్న హనుమాన్ సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యమ్మ గుడి, హనుమాన్ సర్కిల్, మున్సిపల్ కార్యా లయం మీదుగా చిత్రా వతి రోడ్డు సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లా ను స్వచ్ఛ శ్రీ సత్యసా యి జిల్లాగా తీర్చిదిద్దా లని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. తమ వంతు కృషిగా శ్రమధానం చేసి పరిశుభ్ర శ్రీ సత్యసాయి జిల్లా తో పాటు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని సూచిం చారు.వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమ స్యలు, తీసుకోవ లసిన జాగ్రత్తలపై మన చుట్టుపక్కల ఉన్న వారికి ప్రతి




ఒక్కరూ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో తాగునీటి నిల్వలు శుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశాల్లో వేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వర్షపు నీరు నిల్వ ఉండ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాలు, పట్ట ణాలలోని కాలువలు, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడం, పాఠ శాలలు, ఆఫీసులు, మార్కెట్లు పరిశుభ్రం గా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని గుర్తు చేశారు. అందరి భాగస్వామ్యంతోనే "స్వచ్ఛ శ్రీసత్యసాయి , స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" లక్ష్యం సాకారం అవు తుందని పిలుపు నిచ్చారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దా లని జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ సుబ్బ దాసు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రెడ్డి బాలాజీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, తాసిల్దారు కళ్యాణ చక్రవర్తి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## డీఎస్సీ ఫలితాలలో.. మూడేసి ఉద్యోగాలు సాధించిన ఇద్దరు అభ్యర్థులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఒక ఉద్యోగం సాధించడం కష్టమైన ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇరువురు సాధారణ వ్యక్తులు మూడేసి ప్రభుత్వ పోస్టులకు ఎంపికై చరిత్ర





సృష్టించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో ముదిగుబ్బకు చెందిన ఉదయ్ కుమార్ పిజిటి, సోషల్ స్టడీస్ లో రెండో ర్యాంకు, (73 మార్కులు), స్కూ ల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ లో ఏడవ ర్యాంకు (83.39 మార్కులు), టీజీటీ సోషల్ స్టడీస్ లో పదవ ర్యాంకు (79.12 మార్కులు) సాధించి మూడు విభాగాల పోస్టులకు ఎంపికయ్యారు. మండల పరిధిలోని ఎనుములవారిపల్లి చెందిన రైతు కూలీ వీరప్ప, లింగమ్మ దంపతుల కుమార్తె రేవతి స్కూల్ అసి స్టెంట్ లో 9వ ర్యాంకు, పిజిటి లో ఆరవ ర్యాంకు, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ గా అర్హత సాధించి మూడు పోస్టులకు అర్హత సాధించారు. సాధారణ కుటుం బాన్ని చెందిన ఉదయ్ కుమార్ 2012 నుండి డీఎస్సీ పరీక్షలకు హాజరవుతూ తృతిలో అవకాశాన్ని కోల్పో తున్న, నిరాశ చెందక కష్టపడి భవిష్యత్తుపై ఆశతో పరీక్షలకు హాజరుకాగా మూడు పోస్టులకు ఎంపిక కావడంతో వారి తల్లి దండ్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన రేవతి స్థానిక ఎనుముల వారి పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు, శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కాలేజీలో ఇంటర్మీడియట్, అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బిఏ పూర్తి చేసి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. డీఎస్సీ పరీక్షలలో ఒకేసారి 69 ర్యాంకులు సాధించి గ్రామానికి వన్నెతెచ్చారని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ముదిగుబ్బకు చెందిన జయప్రకాష్ ఎస్జీటీ విభాగంలో 42వ ర్యాంకు సాధిం చారు. డీఎస్సీ ఫలితా లలో ప్రతిభచాటిన వీరిని పలువురు అభినందించారు.

# ఆదర్శనీయం టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం

### - జిల్లా ఎస్పీ వి. రత్న

**పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం అందరికీ ఆదర్శ నీయమని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న కొనియా డారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయం తి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యా లయంలో శనివారం జయంతి వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధునిగా, న్యాయ వాదిగా, రాజకీయ వేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా రాణించిన విశేష ప్రతిబాశాలి టంగుటూరి అని. స్వాతంత్ర్య



ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, వారికి ఎదురు నిలిచి తన గుండెలు చూపిన ధీరుడు, ధైర్యశాల అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర ఉద్య మంలో ప్రజలంతా ఆయన్ని 'ఆంధ్ర కేశరి'గా కీర్తించారన్నా రు. పేద కుటుంబంలో పుట్టిన ప్రకాశం పంతులు ఎంతో కష్టపడి, వారాల అబ్బాయిగా ఉన్నత చదువులు చదివి, స్వశక్తితో ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్య మంత్రిగా పనిచేసిన ఘనత ప్రకాశం పంతులుకి దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, ఏవో సుజాత,పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏ ఆర్ .డి ఎస్ పి శ్రీనివాసులు , ఆర్ఐ లు వలి, మహేష్, రవికుమార్, సూపర్డెంట్ సరస్వతి , సిసి చిరంజీవి , ఆర్ ఎస్ ఐ లు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సురవరం మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

**-సంతాప సభలో సిపిఐ సీనియర్ నాయకులు ఐదుకల్లు రవీంద్రనాథ్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** వామపక్షాల ఐక్య ఉద్యమాల కోసం తన జీవిత చరమాంకం వరకు కృషిచేసిన కమ్యూనిస్టు పార్టీ యోధులు సురవరం సుధాకర్ రెడ్డి అని సిపిఐ సీనియర్ నాయకులు ఐదుకల్లు రవీంద్రనాథ్ కొనియాడారు. సిపిఐ అగ్ర నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని ఆయన అన్నారు. శుక్రవారం అనంతపురంలో సిపిఐ కార్యాలయంలో మధ్య తరగతి విభాగం కన్వీనర్ కె. చెన్నకేశవ అధ్యక్షతన సంతాప సభ జరిగింది. ముందుగా సురవరం చిత్ర పడటానికి నివాళలర్పించి, రెండు నిమిషాలు మౌనము పాటించిన అనంతరము రవీంద్రనాథ్ మాట్లాడుతూ 1970లో తనకు సుధాకర్ రెడ్డి పరిచయమని విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు సల్పిన ఉద్యమకారుడని గుర్తు చేశారు. జాతీయ నాయకుడిగా క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్తగా రాజకీయ శిక్షణ తరగతులలో సురవరం ప్రసంగానికి ఎందరో కార్యకర్తలు ఆకర్షితులయ్యారని గుర్తు చేశారు. 1975లో తాను రష్యాకు వెళ్లే సందర్భంలో ఢిల్లీలో ఉన్న సురవరం సుధాకర్ రెడ్డి తో రెండు నెలలు కలిసి ఉండే సమయం దొరికిందన్నారు. అతనితో గల అనుబంధాలను ఆయన పంచుకున్నారు. సిపిఐ ప్రధాన కార్యదర్శిగా మూడు దఫాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన ఎంపీగా పనిచేసిన సమయంలో పేదలకు ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారన్నారు. సిపిఐ, సిపిఎం రెండు పార్టీలు ఒకటవ్వాలని ఐక్య పోరాటాలు ఐక్య ఉద్యమాలతో ఇది సాధ్యమని జీవిత చరమాంకం వరకు ఆయన సలహాలు సూచనలు ఇచ్చే వారన్నారు. పార్లమెంటులో కమ్యూనిస్టులు ప్రాధాన్యత పెరగాలని కోరుకునే వ్యక్తుల్లో ఆయన మొదటి వాడని అన్నారు . తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో సురవరం పాత్ర మరువలేమన్నారు. తాను నమ్మిన సిద్ధాంతాన్ని కార్యకర్త స్థాయి వరకు తీసుకెళ్లిన మహనీయుడని కొనియాడారు. ఎస్టీయు లీడర్ అజయ్ మాట్లాడుతూ 15 ఏళ్ల వయసులోనే విద్యార్థి పోరాటాలకు ఆకర్షితులైన సురవరం సుధాకర్ రెడ్డి భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపారని పోరాటాలు చేసి పేదలకు భూములు పంచిన ఘనత సాధించాడన్నారు. కార్యకర్తగా ఎదిగి జాతీయ నాయకత్వాన్ని తీసుకొని కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఐ నాయకులు మరియు అడ్వకేట్ మాలపాటీ వేణుగోపాల, రూరల్ మండల సిపిఐ నాయకులు చియ్యోడు క్రిష్ణా లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కల్లప్ప,మధ్య తరగతి విభాగం కో-కన్వినర్ తెంపెను నాగేష్, రైతు సంఘం నాయకులు చిట్ర నరేంద్ర, పాతవూరు హమాలీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల

# పింఛన్లపై అపోహలు వద్దు..

**వైసీపీ ప్రభుత్వంలో నకిలీ ధ్రువీకరణ పత్రాల లబ్ధిదారుల,ఏరివేతకే రీ వెరిఫికేషన్..**

**అర్హులైన ప్రతి పెన్షన్ లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాడు...క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న కన్వీనర్**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గత వైసిపి ఐదేళ్ల పాలనలో నకిలీ ధ్రువీకరణ వైద్య పత్రాలు పొంది, దివ్యాంగుల పింఛన్ పొందుతున్న అర్హత గల వారిని గుర్తించి, తొలగించడానికే రీ వెరిఫికేషన్ జాబితా మండల కార్యాలయంలో ప్రచురించడం జరిగిందని, ఇందులో రీ వెరిఫికేషన్ లో కూడా ఎలాంటి తొలగింపు ఉండదని, అయితే కేవలం నకిలీ ధృవీకరణ పత్రాలు పొందిన వారిని మాత్రమే తొలగించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న పేర్కొన్నారు. కావున మండలంలో రీ వెరిఫికేషన్ జాబితాలో వచ్చిన దివ్యాంగులు ఇలాంటి అనుమానాలు అపోహలకు గురికాకుండా, బాధపడాల్సిన అవసరం లేదని, రీ వెరిఫికేషన్ లో ఉన్న ప్రతి ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు చేయబడుతుందని క్లస్టర్ ఇంచార్జి తెలిపారు. మండలంలో నకిలీ వైద్య ధ్రువీకరణ పత్రాలు పొంది, వికలాంగుల పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని, ఇలాంటి వారివి మాత్రమే తొలగించబడతాయని ఆయన తెలిపారు. కావున మండలంలో రీ వెరిఫికేషన్ జాబితాలో పేరున్న ఏ దివ్యాంగులు కూడా, ఆందోళన చెందకుండా, మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ధ్రువీకరణ పత్రంతోపాటు, ఆధార్ కార్డు జిరాక్స్ సంబంధిత అధికారులు జారీ చేసిన నోటీస్ ప్రతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు అందజేసి, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే సదరం క్యాంపులకు హాజరు కావాల్సి ఉంటుందని, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న పేర్కొన్నారు.

## ఆరోగ్యకరమైన

# సమాజాన్ని నిర్మించుకుందాం



**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రంగా రావు కార్యాలయంలో శనివారం స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సంకల్పంపై ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సిబ్బంది, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛత ప్రమాణ పత్రాన్ని స్వీకరించారు. వారు తమ కార్యాలయాలను, ఇళ్లను, గ్రామాలనూ శుభ్రంగా ఉంచుకుంటామని, ఇతరులలో కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తామని ప్రమాణం చేశారు. అనంతరం, మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించే ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపీడీవోతో పాటు కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ, ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎ పి వో అనిల్ కుమార్ రెడ్డి , కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఎ గణేష్ పాల్గొన్నారు.

## వర్షాకాల వ్యాధుల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రత్యేకంగా నిర్వహించారు. అధికారులు వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది. పారిశుద్ధ కార్మికులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున బ్యాక్టీరియా, వైరస్, ఫంగ్స్ లు పెరిగిపోయి అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సూచించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ రజాక్ వలి, ఎంపీడీవో రామకృష్ణ, స్కూల్ హెచ్ఎం ఆర్ఐ రామాంజనేయులు, మాట్లాడుతూ ఈ కాలంలో ఆరోగ్యంగా ఉండటానికి దోమ కాటును నివారించడం, పరిశుభ్రతను పాటించడం, పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచిపోకుండా చూసుకోవడం,ముఖ్యమన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత అనేది వర్షాకాల జాగ్రత్తలలో ప్రధానమైనదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వల్ల రుతుపవనాలతో ముడిపడి ఉన్న ప్రమాదాలు మరియు సవాళ్లు తొలగిపోతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఏఎన్ఎం లక్ష్మి, సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన

# జిల్లా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈనెల 27వ తేదీ నుండి ఐదు రోజులపాటు ఘనంగా జరగనున్న గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేసుకుంటున్న అందరూ నిర్వాహకులకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుందామని సూచించారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు కూడా పండుగ సందర్భంగా చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా నిమజ్జనం రోజు ఆంక్షల పేరుతో నిర్వాహకులను ఇబ్బంది పెట్టకుండా అందరితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్.ఎల్.సి కెనాల్ లో నిమజ్జనం చేయడానికి అనుకూలంగా నీటిని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ విక్రమ్, ప్రధాన కార్యదర్శి సి ఆర్ విశ్వేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులు గాజుల పద్మజ, డాక్టర్ పోగుల కుమారయ్య, కోశాధికారి విశ్వనాథరెడ్డి, సభ్యులు గోపి పాల్గొన్నారు.

# సురవరం మృతిపై సిపిఐ జిల్లా సమితి దిగ్భ్రాంతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి శుక్రవారం రాత్రి మృతి వార్త అనంతపురం జిల్లా సిపిఐ సమితిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె.రాజారెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సురవరం సారథ్యంలో ఐక్య వామపక్ష పార్టీలు ప్రజా పక్షాన పోరాటము చేయడం జరిగిందని సురవరం పోరాట పటిమ యువత ఆకర్షణకు గురైందని విద్యార్థి, యువకులు ఆయన పంథాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. సురవరం జీవిత కాలమూ పోరాట యోధులుగా నిలిచారు.సురవరం సుధాకరరెడ్డి అనంతపురం జిల్లా కౌకుట్ల భూ పోరాటానికి తన వంతు కృషి మరవలేదన్నారు. అనంతపురం జిల్లాలో కరవు ఏర్పడి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ఆత్మహత్యలు నివారించడానికి ఉద్యమాలు రాష్ట్ర సిపిఐ వంతుగా ఆత్మహత్యలు చేసుకొన్న కుటుంబాలకు నగదు సహాయము అందించాలని జిల్లా కార్యదర్శి నారాయణస్వామి గుర్తు చేశారు.

## శ్రీ తులసీధామ వృద్ధాశ్రమంలో

# అఖండ రామ భజన కార్యక్రమం



**మడకశిర, మేజర్ న్యూస్ :**స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ తులసీదామ వృద్ధాశ్రమంలో శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు తిమ్మప్ప ఆధ్వర్యంలో వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామివారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక భజన కార్యక్రమాలను అదేవిధంగా, భక్తి గీతాలను పాడుతూ నిరంతరాయంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు తిమ్మప్ప, ఆశ్రమంలోని వృద్ధులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# కెంకెరలో ఘనంగా కృష్ణ జయంతి వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కెంకెర గ్రామంలో శ్రీకృష్ణ జయంతి వేడుకలను శ్రీకృష్ణ యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి మరియు కలస పూడి ఉత్సవాలను శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించారు. యాదవ యువక సంఘం ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ట్రాక్టర్తో ప్రతిష్టాపన చేసి గ్రామంలోని పురవీధుల గుండా డీజే డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేసుకుంటూ స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశేష పూజా కార్యక్రమాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కెంకెర గ్రామం యాదవ యువక సంఘం సభ్యులు మరియు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## 25న పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల నిరసన

**– తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**

అనంతపురం, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో అర్హత గల దివ్యాంగులకు పింఛన్లు రద్దు చేయడాన్ని నిరసిస్తూ జిల్లాలోని అన్ని వికలాంగుల సంఘాలు కలిపి ఈనెల 25వ తేదీ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్, "ఎస్ హరినాథ్ రెడ్డి" తెలిపారు. పోలియో ఉండి తీవ్ర వికలత్వంతో ఉన్నవారికి పూర్తిగా పెన్షన్ తొలగించడం అన్యాయం. సదరం సర్టిఫికెట్లలో వికలాంగత్వం ఎక్కువ శాతం ఉన్నవారికి వైద్యుల నిర్లక్ష్యంతో పర్సంటేజ్ శాతాన్ని చాలా మేరకు తగ్గించడం, అలాంటి వారి పెన్షన్ రద్దు చేయడం దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ గత జనవరి నుండి పింఛన్ల వెరిఫికేషన్ లో కొంతమంది వైద్యులు అనర్హులకు సర్టిఫికెట్లు మంజూరు చేసి, నిజమైన వికలాంగత్వం కలవారికి తీవ్ర అన్యాయం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం పింఛన్ల మంజూరు చేస్తున్నప్పటికీ సెప్టెంబర్ వచ్చేనెలలో పింఛన్లు రావు అని చెప్పేసి నోటీసులు ఇవ్వడం అనేది చాలా దుర్మార్గమైన చర్య, ఎవరైతే అర్హత గల దివ్యాంగులు ఉన్నారో వారందరూ కూడా సోమవారం రోజున 25వ తేదీ అందరూ తప్పకుండా కలెక్టర్ ఆఫీస్ కు తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరుతున్నాను. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రజా మరియు కుల సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ప్రతి ఒక్కరూ మీకు ఇచ్చిన రద్దు నోటీసు తో పాటు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్ పాతది మరియు కొత్తది, వీటినన్నిటి జిరాక్స్ తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం పుట్టపర్తికి చేరుకోవాలని కోరుతున్నాను.

## చెరువు భూమిని కాపాడాలని ఎమ్మార్వోకు వినతిపత్రం



పరిగి మేజర్ న్యూస్:శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలోని ఊటుకూరు చెరువులో నీటి మునగడ ప్రాంతంలో సర్వే నంబర్ 242లో ఏకాంగ 16ఎకరాలకు పాస్బుక్ 2010 సంవత్సరములో సృష్టించారు. పాస్బుక్ లో పి.శ్రీదేవి/పి. శివకుమార్ పేరు మీదుగా ఎవరుకనివిని ఎరుగనిరీతిలో సినిమా స్టైల్ లో పాస్బుక్ కి ఎమ్మార్వో సంతకాలు సీలు ఉన్న పేపర్లు బయటపడ్డాయి.చెరువు భూమిని పాస్బుక్ చూపించి అమ్మడానికి సిద్ధంయ్యారు కొంతమంది కిలాడి బ్రోకర్లు. ఈ విషయం నే తెలుసుకున్న జై భీమ్రావు పార్టీ ఊటూరు గ్రామానికి చెందిన నాగరాజు వెంటనే ఎమ్మార్వో దృష్టికి శనివారం తీసుకువెళ్లి విషయాన్ని వివరించారు.వెంటనే రద్దుచేసి నకిలీ పాస్ బుక్కులు చేపించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వో హసీనా సుల్తానా మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు అమ్మడానికి వీలు లేదు అలా ఎవరైనా అమ్మాలని ఆలోచన ఉన్న మాకు తెలియజేయండి కచ్చితంగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఊటూరు గ్రామంలో చెరువులో జరిగిన నకిలీ పాసుబుక్ భూమిని ఎంక్వయిరీ చేయిమిస్తామని అదేవిధంగా ప్రభుత్వ భూములను ఎవరు కొనుగోలు చేయకండి అంటూ దీనివల్ల మోసపోతారు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు మాటలు నమ్మి మోసపోవద్దండి అని తెలిపారు.

## ఫక్రుద్దీన్ అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన జనం

**ఆర్టీసీ క్యాషియర్ గా, ప్రజా సేవకులుగా పేరు పొందిన ఫక్రుద్దీన్..**

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణంలోని గత ఎన్నో సంవత్సరాల నుండి ఆర్టీసీ డిపోల్లో క్యాషియర్ గా పని చేస్తూ, ఎంతోమందికి తన వంతు ఆర్థిక సహాయం, అన్నదాన తదితర కుల మతాలకు అతీతంగా ఆత్మీయత భావనతో సేవా దృక్పథంతో పనిచేసిన ఆర్టీసీ క్యాషియర్ ఫక్రుద్దీన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు ఫక్రుద్దీన్ అంతిమయాత్రలో కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫక్రుద్దీన్ భౌతిక దేహాన్ని హిందువులు కూడా వందల సంఖ్యలో మోయడంతో పాటు, అంతిమయాత్రలో చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఫక్రుద్దీన్ లేని లోటు ఆర్టీసీ కార్మికులు, ప్రజలు, బస్టాండ్ లో చిరు వ్యాపారస్తులు కన్నీరు మున్నీరయ్యా. ఈ కార్యక్రమంలో టిడిపి వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, వైసిపి నాయకులు బిక్కీ హరి, మౌనిక చికెన్ సెంటర్ గ్రేటర్ గాజుల మల్లికార్జున, ఆర్టీసీ కార్మికులు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



# ఆహార శుద్ధి యూనిట్లకు దరఖాస్తు చేసుకోండి



పుట్టపర్తి, మేజర్ న్యూస్: ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ కార్య నిర్వహణ సంచాలకుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పచ్చళ్ళు, పిండి వంటలు, పశువుల దాణ తయారీ తదితర పరిశ్రమలకు ఏర్పాటుకు కేవలం 10 శాతం పెట్టుబడి పెడితే ప్రభుత్వమే ఆర్థిక సహకారం ఇస్తుందన్నారు.ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద 35 శాతం (గరిష్ఠంగా 10 లక్షల రూపాయలు) వరకు రాయితీ అందజేస్తుందని, పొదుపు సంఘాల మహిళలకు ఒక్కొక్కరికి రూపాయలు 40 వేల చొప్పున సాయం అందిస్తామన్నారు. 35 శాతం రాయితీపై ఋణం తీసుకుని యూనిట్ ను విస్తరించుకోవచ్చునని తెలిపారు.

# మండలంలో పక్కదారి పడుతున్న ప్రజా సంఘాలు..



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలంలో ఎన్నో ప్రజా సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు అయితే కొందరు ప్రజా సంఘాలను అడ్డుపెట్టుకొని వ్యాపారులను ఆర్ఎంపీ డాక్టర్లను అధికారులను పాఠశాలలను ప్రైవేటు హోటల్స్ నిర్వాహకులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేసి సొమ్ము చేసుకుంటున్నారు, మరికొన్ని సంఘాల సభ్యులు ఏకంగా ఎస్సీ ఎస్టీ కేసులను వీరికి లబ్ధిచేకూర్చే విధంగా పోలీస్ స్టేషన్ బయట సెటిల్మెంట్లు చేయటం దురదృష్టకరం అధికారులు కేసు నమోదు చేయడానికి సిద్ధంగా ఉన్న, కొంతమంది ప్రజాసంఘాలను అడ్డుపెట్టుకొని ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అండగా ఉండాల్సిన వారే అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు గౌరవం తగ్గకుండా రాజకీయ నాయకుల దృష్టిలో గొప్ప లీడర్స్ అని అనిపించుకోవడం కోసం జేబులు నింపుకోవడం కోసం సెటిల్మెంట్స్ చేస్తున్నారు . అదేవిధంగా పత్రికల్లో పని చేస్తున్న కొంతమంది విలేకరులు ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారు మండల కేంద్రంలో జిరాక్స్ దుకాణంలో లాయర్ నోటరీ ఇష్టానుసారంగా లాయర్ లేకుండానే ప్రజలకు అధిక లాభాలకు అమ్ముకుంటున్నారు. మరి కొంతమంది రోజు గడుపుకోవడం కోసం రోజుకు 20 మందికి కాల్ చేయడం డబ్బులు వేపించుకోవడం అలా డబ్బులు వెయ్యకపోతే వారిపై లేనిది ఉన్నట్టుగా చిత్రీకరించడం. ద్విచక్ర వాహనాల ఈఎంఐ కట్టకపోతే అధికారులపై ఒత్తిడి తీసుకురావడం ఇలా కొంతమంది విలేకరులు చేస్తున్నారు. అక్రిడేషన్ విషయంలో పనితీరును గమనించి అదేవిధంగా ప్రజాసంఘాలపై కలెక్టర్ విచారణ జరిపి సంఘాల రిజిస్ట్రేషన్ లను రద్దుచేసి, పత్రికలు ప్రజా సంఘాల పేర్లతో వసూళ్లకు పాల్పడుతున్న సంఘ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావు పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు నాగరాజు హరి నవీన్ శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు.

## బిజెపి కొట్టాలలో మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

**అతని వద్ద నుంచి 144 మద్యం బాటిల్ స్వాధీనం.**

**నాలుగో పట్టణ సీఐ సీఐ జగదీష్.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని బిజెపి కొట్టాలలో నివాసం ఉండే షేక్ అస్లాం భాష(49) అనంతపురం నగరంలోని పలు వైన్ షాప్ లలో మద్యం కొన్ని బిజెపి కొట్టాలలో తన ఇంటి వద్ద ఎక్కువ ధరకు అమ్ముతున్నడన్న సమాచారంతో పోలీసులు పక్కా ప్రణాళికతో అతడిని, అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి మద్యం బాటిల్లు,స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

## సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరం

**– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి**



మడకశిర, మేజర్ న్యూస్:సిపిఐ అగ్రనేత, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటని మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరా రెడ్డి తెలిపారు.ఎక్స్ వేదికగా అయన సంతాపం తెలియజేసారు. సుధాకర్‌రెడ్డి మరణం ఎంతో బాధాకరమన్నారు.అయన పవిత్రమైన ఆత్మకు శాంతి ప్రసాదించాలని అయన దేవుడిని ప్రార్థించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. సురవరం సుధాకర్‌రెడ్డి ఎంపీగా, సమాజం పట్ల నిబద్ధత, పేద ప్రజలకు మంచి చేయాలన్న తలంపు సురవరం సుధాకర్‌రెడ్డిలో ఉండేదని అయన గుర్తు తెచ్చుకున్నారు. ఆయన మరణం కమ్యూనిస్ట్ పార్టీకే కాకుండా బడుగు, బలహీన వర్గాలకు తీరని లోటన్నారు.

## దేశ ఆస్తి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దొంగల చెరలోకి వెళ్లనివ్వం..

**– క్లాక్ టవర్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద పిడిఎస్ఓ నిరసన**




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : భారతదేశ ఆస్తి అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ని దొంగల చెరలోకి వెళ్లనివ్వమని పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ అశోక్ అన్నారు. శనివారం స్థానిక క్లాక్ టవర్ వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర ఉక్కు సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాసరాజు వంటి నాయకులు ఎన్నికల ముందు స్టీల్ ప్లాంట్ రక్షణకు హామీ ఇచ్చినప్పటికీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విధానాలకు మద్దతు నిస్సిగ్గుగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ సంజీవ్, జిల్లా కమిటీ అధ్యక్షులు జస్వంత్, శశి, పట్టణ అధ్యక్షులు దాదు, సహాయ కార్యదర్శి సాయి విజయ్, కమిటీ సభ్యులు విష్ణు సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవ..



పామిడి మేజర్ న్యూస్ పామిడి లోని పంచాయతీ కార్యాలయంలో సువర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై మండల ఈవో అశ్వర్థ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ మండల ఈవో అశ్వర్థ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం తప్పనిసరిగా అధికారులు ప్రజలు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. దీనివల్ల గ్రామంలో శుభ్రత ఏర్పడుతుందని, ఈ కార్యక్రమం పట్ల ప్రజలందరికి అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలన్నారు. పంచాయతీ కార్యాలయం నుండి ఎద్దులపల్లి రోడ్డులోని అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో (ఇఓ) అస్వర్థ పంచాయతీ కార్యాలయం, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో ఎన్ఎంయుఏ నూతన కమిటీ ఏకగ్రీవం

### – ముఖ్య అతిథులుగా జోనల్ రీజినల్ కమిటీల కార్యవర్గ సభ్యులు

మడకశిర, మేజర్ న్యూస్: ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపో యూనిట్ ఎన్ఎంయుఏ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మడకశిర పట్టణంలోని హిందూపురం రోడ్డులోగల మార్కెట్ యార్డ్ లో శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, రీజనల్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీరామ్ నాయక్,షబ్బీర్, ఉపాధ్యక్షులు వలిసాబ్,తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్త్రీ శక్తి పథకం తర్వాత కండక్టర్లు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ చేస్తున్న కృషి పట్ల నాయకులు ప్రసంగిస్తూ వివరించారు. ఈ సమావేశంలో భాగంగా మడకశిర డిపో నూతన కమిటీ ఆర్గనైజేషన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.న అధ్యక్షులుగా ఏడి నారాయణ (డ్రైవర్), కార్యదర్శిగా ఎన్.కరియప్ప (డ్రైవర్) కోశాధికారిగా బిఎస్ నాయక్, సహకార్యదర్శిగా వెంకటేష్ (కండక్టర్), ఉపాధ్యక్షులుగా సుదర్శన్ (కండక్టర్), ప్రచార కార్యదర్శిగా కార్తీక్ (కండక్టర్). అదేవిదంగా డిపో గ్యారేజ్ కమిటీ అధ్యక్షులుగా కోచ్ బిల్డర్ రాము, కార్యదర్శిగా మెకానిక్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎంయుఏ స్థానిక నాయకులు రామకృష్ణ, సుబ్బరాయుడు, ముద్దన్న, జయసింహ, పురుషోత్తం, పాల్గొన్నారు.

## దామోదర సంజీవయ్య భవన్‌లో స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని దామోదర సంజీవయ్య భవన్ లో ఉన్న జిల్లా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కార్యాలయంలోనూ, ఆవరణంలో పిచ్చి మొక్కలు... చెత్తా చెదరంను తొలగించారు. పరిసరాల పరిశుభ్రత ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. అనంతరం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, సూపర్డెంట్ సురేష్, సాంఘిక సంక్షేమ శాఖ సూపర్డెంట్ రాజేష్, ఉద్యోగులు , సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛందరపై ప్రతిజ్ఞ నిర్వహించారు.

## బసవనపల్లిలో శనీశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు

అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 23: మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో ఆఖరి శనివారం శ్రావణమాసం సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామి హారతి ఉత్సవాల వేడుకలను గ్రామ ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజామున అర్చకులు అభిషేకం తైలాభిషేకం నవగ్రహ పూజా హెూమాది కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు హారతి ఉత్సవాలను నిర్వహించి ప్రధాన వీధుల గుండా ముఖ్యమైన దేవాలయాల వద్ద విశేష పూజలు అనంతరం శ్రీ శనీశ్వర స్వామి దేవాలయం విచ్చేసి స్వామివారికి ప్రదక్షిణ నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి వెండి కిరీటాన్ని దాతలు పద్మావతి, టి. శేఖరప్ప, ఈడిగ శేఖరప్ప, మద్దేవు హనుమంతరాయ, గంగమ్మ, సుశీలమ్మ లు స్వామి వారికి బహుకరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని బసవనపల్లి గ్రామానికి చెందిన దాసరి శ్రీరాములు, మణియమ్మ దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శనీశ్వర స్వామి సేవా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## తొలగించిన పెన్షన్లను ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలి : వైసిపి



తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో వేలాది విక లాంగుల పెన్షన్లు తొలగించడం అన్యా యమని, తొలగించిన పింఛన్లను వాటిని వెంటనే పునర్ధిం చాలని వైసిపి మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక శివగంగిరెడ్డి మిషన్లు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మానవ త్వానికి విరుద్ధమని ఆరోపించారు. దివ్యాంగులకు జీవనాధారమైన పెన్షన్లను మండల వ్యాప్తంగా 300 పెన్షన్లను తొలగిం చడం అన్యాయం కాదా? అని ప్రశ్నిం చారు. అధికారుల నిర్ధారణ లేకుండా, గతంలో ఇచ్చిన పెన్షన్లను సమగ్ర సర్వే చేయకుండా వికలాం గుల పేర్లు జాబితా నుండి తొలగించడం తో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగు లకు ఇచ్చే పెన్షన్ కేవలం ఆర్థిక సహా యం మాత్రమే కాక, వారి ఆత్మగౌరవానికి, గౌరవప్రదమైన జీవితానికి మూల మన్నారు. “ప్రభుత్వం సంక్షేమాన్ని పక్కన పెట్టి, అంకెలతో ఆడుకుంటూ, బాధితులను కష్టాల్లోకి నెడుతోందని విమర్శిం చారు. అధికారులు పారదర్శకత లేకుండా పనిచేయడం వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారన్నారు.ఈ తొలగింపుల వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే వికలాంగుల పెన్షన్లను పునర్దించకపోతే బాధితులతో కలసి ఆందోళనలు నిరసన కార్యక్రమం చేపడతా మన్నారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, ఇందుకూరి విశ్వనాథ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి సూర్యనారాయణ, నరేంద్ర, ప్రకాష్, హరినాథ్, లక్ష్మయ్య, శంకర, తాహిర్, విశ్వనాథ్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, రెడ్డప్పరెడ్డి, నరసింహారెడ్డి, చంద్ర ,కొండయ్య, శ్రీనివాసులు, కుమార్ సునీల్ రెడ్డి, శివరామిరెడ్డి, శంకర్ రెడ్డి రమేశ్ నాయక్ బిస నిజాం నరసింహులు, సాలెమ్మ, ఆదెమ్మ, నాయకులు పాల్గొ న్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నా పట్టించుకోరా?

### – రైతుల సమస్యలపై చంద్రబాబు నిర్లక్ష్యం

### –వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రైతులకు అందాల్సిన యూరియా... అధికారులు, డీలర్లు కుమ్మక్కై బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నా... కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ కూటమి పాలనలో ఎరువుల మాఫియా విజృంభిస్తోందన్నారు.ఇన్నాళ్లు.. ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా చూశామని ,ఇప్పుడు ఎరువుల మాఫియా ను చూస్తున్నామన్నారు.ఎరువుల మాఫియా వెనుక టీడీపీ నేతల హస్తముందని,కేంద్రం నుంచి వచ్చిన యూరియా డీఏపీ వంటి ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లాయన్నారూ. యూరియా సరఫరా లో ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా విఫలం చెందారన్నారు.పంటల సాగు సమయంలో యూరియా, డీఏపీ డిమాండ్ ఉంటుందన్న విషయం సీఎం చంద్రబాబు కు తెలియదా? అని ప్రశ్నించారు.కేంద్రం నుంచి వచ్చిన యూరియా, డీఏపీ వంటి ఎరువులు ఎక్కడికెళ్లాయని తేల్చాలన్నారు.




ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఎందుకు సమీక్ష జరపలేదని,వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో రైతులకు పుష్కలంగా ఎరువులు అందేవని,వైఎస్ జగన్ హయాంలో పంట నష్ట పరిహారం ఏ సీజనుకా సీజన్ లో వచ్చేదన్నారు. పంటనష్ట పరిహారం, ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వడం లో చంద్రబాబు సర్కార్ విఫలం చెందిందని వెంకట్రాంరెడ్డి విమర్శించారు.

## వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

### – మెడికల్ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

### –ప్రతిజ్ఞ చేయించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా




అనంతపురం, మేజర్ న్యూస్ : స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా అనంత మెడికల్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆద్వర్యం లో రుతుపవన పరిశుభ్రత అనే అంశం పైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ శుభ్రత శరీరానికే కాదు పరిసరాలకు ప్రకృతి కి కూడా ఉండాలని ముఖ్యంగా వర్షాకాలంలో నిలువ నీళ్లు లేకుండా పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని, కొబ్బరి బొండాలలో, సైకిల్ టైర్ల లో,మూతలు లేని నిలువ నీటిలో దోమలు ఆవాసాలు ఏర్పాటు చేసుకుని లార్వా లను పొదిగి దోమలు ద్వారా సంక్రమించే డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,మెదడు వాపు వ్యాధి,ఫైలేరియా లాంటి రోగాలకు కారణం అవుతాయని అందుకే దోమలు లేకుండా పొగ,గాంబోసియా చేపలను,నూనెలను వాడి దోమలు నీటిలో లేకుండా చేసుకోవాలని,దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని తెలిపారు.ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సులు శోభారాణి, అర్పియ లు చేతులను ఎలా శుభ్రపరచుకోవాలని శానిటేషన్ సిబ్బందికి చేసి చూపించి వారితో అలవాటు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకృత్వ పోటీలో గెలుపొందిన మెడికోలు హర్ష శ్రీ విష్ణు,పరిణీత సాయి,ప్రతిమ యాదవ్,పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్ సకల అభిరామ్ లకు ప్రశంస పత్రం , మెడల్ తో సత్కరించారు. తరువాతప్రిన్సిపాల్ షారోన్ సోనియా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ మధు,డాక్టర్ శంకర్, పి ఆర్ ఓ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, సాస నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉమా మహేశ్వర రావు,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమన గోపీచంద్, ఫిజికల్ డైరెక్టర్ నరసింహ నాయక్,ప్రొఫెసర్ లు డాక్టర్ శాంతి రెడ్డి,డాక్టర్ దుర్గ,డాక్టర్ సరళ,ఇతర డాక్టర్లు రమేష్ బాబు,డాక్టర్ వేముల సరోజ,డాక్టర్ శాహాజీర్, డాక్టర్ ప్రవీణ,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ గీతాంజలి,డాక్టర్ నీరజ,డాక్టర్ లలిత భవానీ,డాక్టర్ దివ్య,డాక్టర్ కృష్ణ వేణి, పాల్గొన్నారు.



## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిపాలన భవనంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి మొద టి ముఖ్యమంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలను తెచ్చి అప్పట్లోనే ప్రజలను సుపరిపాలన అందించి ప్రజాదరణ పొందారని తెలిపారు. అనంతరం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల లో కూడా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ ఆచా ర్య పి. చెన్నా రెడ్డి కళాశాల సిబ్బంది ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, హెచ్ ఓ డి లు, కంట్రోలర్స్, డిఆర్ లు, ఏ ఆర్ లు, భోధన, భోధనేతర, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తాదులు

అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో శని వారం ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రావణమాసం సంద ర్భంగా పలు దేవాల యాల్లో ఘనంగా పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. భక్త ధులు ఉపవాసంతో వేకువ జామనే ఆమ డగూరు ఆంజనేయ స్వామి, ఏ. కొత్త పల్లి బొబ్బిలి కోట కోదండ రామస్వామి శ్రీ చౌడేశ్వరిదేవి మామిడి మాకులపల్లి ఆంజ నేయస్వామి, దేవాల యాల్లో,స్వాముల వారికీ ప్రత్యేక అలం కరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం శ్రావణ మాసం సందర్భంగా, అమావాస్య రోజు అన్ని శుభాలు జరుగు తాయని భక్తుల నమ్మకం. శ్రావణ మాసం 5 వ శనివారం అమావాస్య, సంద ర్భంగా పండ్లు పలహారాలతో పాటు , ప్రత్యేక పూలతో నూతన వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పూజలు చేసుకునేందుకు భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందు కున్నారు. గుండు వారి పల్లి గువ్వలపల్లి సానేవారి గ్రామస్తులు మాట్లాడుతూ శ్రావణ మాసంలో పూజలు నిర్వహిస్తే మంచి జరుగుతుందని భక్తులు నమ్మకం. ఈ ఉదయం నుంచి ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్ దంపతులు భక్తాదు లకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.

## నాలుగు సంవత్సరాల స్టాంప్ డ్యూటీ పంచాయతీలకు మంజూరు చేయాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీలకు రిజిస్టర్లు, ప్లాట్లు అమ్మకాలకు వచ్చిన సర్ చార్జెస్ సంబం ధించిన నిధులు సబ్ రిజిస్టర్ కార్యాల యంలో జమ చేయడం జరుగుతుం దని, ఆ నిధులు పంచాయతీలకు జమ కాకపోవడం చేత అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడిందని అందుకోసం కదిరి సబ్ రిజిస్టర్ కార్యా లయంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. త్వరతగతిన స్టాంప్ డ్యూటీ నిధులు మంజూరు చేయాలని వారు కోరినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బొజ్జ నాయక్, అమర్నాథ్ రెడ్డి, భారతి, నాయకులు నాగరాజు నాయుడు, నరసిం హమూర్తి, రామమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో జిల్లాస్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన నరేష్



కొత్తచెరువు, మేజర్ న్యూస్: ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితా ల్లో కొత్తచెరువు మండలం కేశాపురం గ్రామానికి చెందిన ఉడమల నరేష్ అద్భు త విజయాన్ని సాధిం చాడు. స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) విభా గంలో 88.5 మార్కు లు సాధించి సత్య సాయి జిల్లాలో మూడో ర్యాంక్ దక్కించుకున్నాడు. ఇంటర్ చదివే రోజు ల్లోనే కష్టపడి, పట్టు దలతో చదువుతూ ఈ ఘనతను సాధించడం విశేషం. విద్యపై చూ పిన ఆసక్తి, ఉపాధ్యా యుల మార్గదర్శ కత్వం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అతడిని ఈ స్థాయికి చేర్చిందని గ్రామస్థులు గర్వంగా పేర్కొన్నారు. సహచర విద్యార్థులు కూడా నరేష్ విజ యంపై సంతోషం వ్యక్తం చేశారు. స్థానికులు అభినం దనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

### బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని నెరవేర్చుకోవాలి

**- వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణమూర్తి**



కదిరి, మేజర్ న్యూస్:కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చా లని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆయన స్వగృహం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లా డుతూ 70 సంవత్స రాలుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల ముందు నాయకుల హామీలు ఇవ్వడం ఆ తర్వాత హామీలను విస్మరించడం, వాల్మీ కులను మోసం చేయ డం జరుగుతోందని విమర్శించారు. గత ఎన్డీఏ ప్రభుత్వంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని అయితే కేంద్ర ప్రభుత్వం రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా వారు పలు ప్రశ్నలు సంధిస్తూ తిరిగి తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప బోయ వాల్మీ కులను ఎస్టి చాబితా లోకి చేర్చింది లేదని వాపోయారు. గతంలో కర్నూలు సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చు తామని హామీ ఇచ్చారని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం రాయలసీమ జిల్లాల్లో సభల్లో ఎస్టీ జాబితాలోకి చేర్చుతామని హామీలు ఇచ్చారని నేటికీ కూడా ఆ హామీ అమలు చేయలేద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి సంఘ నాయకులు పెద్దలతో సమావేశం నిర్వహించి, అమ్మ సూచనలు తీసుకొని ఆపై అసెంబ్లీలో తీర్మానం చేసి పంపితే సైతం ఆమోదం తెలుపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో వాల్మీకి సంఘ నాయకులు ఆనంద్ శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మైన్స్ శాఖ పరిధిలో ఉచిత ఇసుక విధానం అమలుపై ఏజెన్సీలు, రవాణాదారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇసుక సక్రమంగా మనకు అందుతుందా లేదా, ఇసుక ధరలు మనకు ఎక్కువ ఉన్నాయా.. తక్కువ ఉన్నాయా, ఉచిత ఇసుక విధానం మీకు అనుకూలంగా ఉందా లేదా అంటూ కాల్స్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. సక్రమంగా ఇసుక ఆపరేషన్స్ చేయాలని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇసుకను సక్రమంగా అందుబాటులో పెట్టాలన్నారు. ఇసుక లోకేషన్స్ లో ఉన్న వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మైన్స్ సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అందులో అన్ని వివరాలు తెలియజేయాలన్నారు. ఎలాంటి నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మైన్స్ డిడి ఆదినారాయణ, కనేకల్ తహసీల్దార్ బ్రహ్మయ్య, తాడిపత్రి మైన్స్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల కుదింపుతో వికలాంగులను కుదేలు చేయకండి



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నందు దివ్యాం గుల పింఛన్ల తొలగిం పుపై మండల నాయ కుల ఆధ్వర్యంలో శనివారం పాత్రికే యుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లో పింఛన్ల కుదిం పుతో దివ్యాంగుల జీవితాలు కుదేలు చేసే విధంగా తొలగింపు చేస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 14 గ్రామ పంచాయతీలలో దాదాపు ఇప్పటికే 150 మంది దివ్యాం గుల పింఛన్లను పూర్తి స్థాయిలో తొలగిం చారని, పింఛన్ వెరిఫికేషన్ అని పెద్ద మొత్తంలో తొలగించేం దుకు ప్రభుత్వం సన్న ద్ధమైందని విమర్శిం చారు. దివ్యాంగులను ఇబ్బంది పెట్టే విధంగా వెరిఫికేషన్ సెంటర్లను హిందూపురం, కడప, రాజంపేట వంటి సుదూర ప్రాంతాల్లో ఏర్పాటుచేసి దివ్యాం గులు మరింత ఇబ్బంది పడేటట్లు కూటమి ప్రభుత్వం చేస్తోందని ఆరోపిం చారు. ఇప్పటికైనా రీ వెరిఫికేషన్ సెంటర్లను స్థానిక నియోజకవర్గ స్థాయిలో, పూర్తిస్థాయి వికలాంగత్వం పొంది న, మరికొంతమంది దివ్యాంగుల కొరకు మండల స్థాయిలో ప్రత్యేక రీ వెరిఫికేషన్ సెంటర్లను ఏర్పాటు చేసి దివ్యాంగులను ఇబ్బందులు గురి కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపా లని కోరారు. . రీ వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగుల పింఛన్ల తొలగింపు చేయడం వలన దివ్యాంగుల మనోభావాలు దెబ్బతిని ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మహ త్యలకు పాల్పడు తున్నారని, దివ్యాం గులు ఇబ్బందులకు గురికాకుండా యధావిధిగా పింఛన్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ గజ్జల రవీం ద్రారెడ్డి, వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, జిల్లా జడ్పీ కో ఆప్షన్ ఫయా జ్ అలీ, ఎంపీటీసీ ఇక్బాల్, మాజీ ఎంపీపీ తాతం జగ న్మోహన్, సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయ కులు ఎస్.జె బావోద్దీన్, ఆజాద్, దివ్యాంగుల సంఘం నాయకులు ఇంతి యాజ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం భూమిని సిద్ధంగా పెట్టుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



తాడిపత్రి, మేజర్ న్యూస్: - లిరెవెన్యూ పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం అవసరమైన భూమిని సిద్ధంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం తాడిపత్రి మండలం పెద్దపొలమడ గ్రామం పరిధిలో అనంతపురం - తాడిపత్రి జాతీయ రహదారి పక్కన సర్వేనెంబర్ 1390 లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే పెట్రోల్ బంక్ కోసం జిల్లా కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమశేఖర్, పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలి

-జిల్లా ఎస్పీ రత్న..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: వినాయక ఉత్సవాలలో ప్రతి సంవత్సరం లాగే పోలీస్ అధికారులు అందరూ గట్టిగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.సబ్ డివిజన్ల వారీగా పోక్సో మిస్సింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్ పెండింగ్ కేసులపై డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో మాట్లాడుతూ వారి వారి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను సిసి టిఎన్ఎస్ ఆధారంగా ఎస్పీ సమీక్షించారు. నేర పరిశోధన మరియు న్యాయ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ రికార్డులు మరియు ఆన్‌లైన్ డేటా వంటివి సాక్ష్యాలుగా ఉంటూ నేరస్తులకు శిక్ష పడుటలో న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, వేగవంతంగా ఉపయోగపడుతుందన్నారు. సింగల్ విండో విధానం ద్వారా ఆన్లైన్ లో వెబ్సైట్ ద్వారా ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకుని అనుమతులు పొందాలన్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత ఏడాది ఈ ఉత్సవాలలో గొడవలు పడి కేసులు నమోదైన వారితో పాటు పాత నేరస్తులను ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా బైండోవర్ చేయాలన్నారు.

వినాయక ఉత్సవ కమిటీ వారితో మరియు పీస్ కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేసి వినాయక విగ్రహ ప్రతిష్ఠ నుండి నిమజ్జనం వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయాలన్నారు. ప్రధాన పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసే పెద్ద పెద్ద విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకునే విధంగా కమిటీ వారికి సూచించాలన్నారు.ఆయా మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలన్నారు. మీ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల గురించిన పూర్తి సమాచారం స్టేషన్ అధికారి వద్ద ఉండాలని,రాత్రి వేళల్లో విగ్రహాల ప్రాంతాలలో పోలీస్ గస్తీలు నిర్వహించాలని ఆదేశించారు. విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతాలలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను క్షుణ్ణంగా సీసీ టీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని, అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు.మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి కేసుల గురించి సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వివిధ కేసులలో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంశ పత్రాలు అందజేశారు.

# 'మాతృ మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

డి యం హెచ్ ఓ డా.ఈ.బి.దేవి

అనంతపురం, మేజర్ న్యూస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన జూలై మాసంలో జిల్లాలో జరిగిన 6 శిశు మరణాలు ,ఇద్దరి మాతృమరణము లు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్లు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు ,శిశుమరణాలు నివారించాలని లేని పక్షంలో అందుకు కారకులను గుర్తించి తగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ముఖ్యంగా మాతృ మరణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు, ముఖ్యంగా ప్రమాదకర లక్షణాలు ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఇప్పటి అప్పుడు వారితో పాటు వారి తల్లిదండ్రులు కు సైతం అందుబాటులో ఉండి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,వారు సుఖప్రసవం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల వల్ల గర్భిణి ల ఆరోగ్యం మరియు పిల్లల ఆరోగ్యం ప్రమాదాలలో పడుతుందని వైద్య పరంగా ఎంతో అభిరుచి చెందిన ఈ రోజులలో కూడా మూఢనమ్మకాలు పాటించడం తగదన్నారు వారిని చైతన్య పరచడం మన బాధ్యత అన్నారు,ముఖ్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణం తో మరో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరు వారాల నుండి ఆరు నెలల పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు , మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖ లో ఉన్న సూపర్వైజరీ సిబ్బంది కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు,

ఐ సి డి యస్ ప్రాజెక్టు వారు,గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలు



లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు. అలాగే రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కువ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలని ఆదేశించారు .ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్,వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ డేవిడ్ సిల్వం రాజు మాట్లాడుతూ శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు , మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు ముర్రి పాలు తాగించడం మంచిది కాదన్నారు . ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా యుగంధర్ ,మత్తు మందు నిపుణులు,డాక్టర్ నవీన్ కుమార్,చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ ప్రణీత్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పద్మశ్రీ, డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీల దేవి ,హేమలత ఐ సి డి యస్ సి డి పి ఓ లు అనురాధ,ఉమాశంకరమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఒప్పంద పత్రాలు అందజేత

కదిరి, మేజర్ న్యూస్ : పిఎం సూర్య గార్ ముఫ్త్ బిజిలి యోజన పథకం లో భాగంగా కదిరి పట్టణంలోని శీనా హొటల్ పై శనివారం 8 కే డబ్ల్యూ ఎస్ రూఫ్టాప్ సోలార్ ఇన్స్టలేషన్ చేసుకో వడం జరిగింది. అందు లో భాగంగా కదిరి డి1 సెక్షన్ ఏఈ శ్రీనివాస్ నాయక్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అలాగే వినియోగ దారుడికి ఒప్పంద పత్రాన్ని అందజేశారు. 3 కే డబ్ల్యూఎస్ సోలార్ వేసుకోవడం 78000 సబ్సిడీ వస్తుందని, 25 సంవత్సరాలు కరెంట్ బిల్లు ఉండదు అని, మన ఇంటి అవసరాలకు పోను మిగినిన విద్యుత్ ను గ్రిడ్ కు కనెక్ట్ చేయడం వల్ల అదనపు ఆదాయం కూడా వస్తుందని వివరించారు. సొంత ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరూ సోలార్ ఇన్స్టాల్ చేసుకో వాలని చేపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి డి1 సెక్షన్ ఏఈ శ్రీనివాస్నాయక్ ,లిఖిత్ కుమార్ రెడ్డి వెండర్ ఎల్ ఎస్ అల్లాబకాశ్, షాబాజ్ ,అయాజ్ ఖాన్ పాల్గొన్నారు.



## సమన్వయంతో పని చేసి గణేష్

# చతుర్థి ఉత్సవాలను విజయవంతం చేయండి.

జిల్లాలోని అందరు ప్రజలు పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించండి : జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ...



అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్...నెల 27 నుండి 31 వరకు నిర్వహిస్తున్న గణేష్ చతుర్థి ఉత్సవాలను సంబంధిత శాఖలు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని, ప్రజలందరూ పర్యావరణహిత విగ్రహాలను వినియోగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు.శనివారం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు అనంతపురము జిల్లా శ్రీ గణేశ ఉత్సవ సమితి మరియు సంబంధిత అధికారులతో జెసి శ్రీ గణేశ చతుర్థి ఉత్సవ నిర్వహణ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వినాయక చతుర్థి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వాహకులు సంబంధిత పర్మిషన్లు పోలీసు, ఫైర్ మున్సిపల్/ పంచాయతీ విభాగాలతో తీసుకోవాలని సూచిస్తూ పెద్ద విగ్రహాల ఏర్పాటు చేసిన మండపాలలో సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలని, భక్తి భావన పెంపొందేలా అక్కడ భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాలన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని, పూజకు వినియోగించాలని సూచిస్తూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, హానికరమైన రంగుల వినియోగం పై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సంబంధిత మునిసిపల్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని, అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో గణేశ చతుర్థి వేడుకలు ఈనెల 27 నుండి 31 వరకు నిర్వహిస్తున్న వాటిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత జాగ్రత్తతో బాధ్యతతో పండుగ వాతావరణంలో సమన్వయంతో నిర్వహించాలని జెసి కోరారు.

## టంగుటూరి ప్రకాశం

# పంతులు జీవితం ఆదర్శనీయం

: జెసి శివ్ నారాయణ్ శర్మ



అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్..ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారు ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వారి జీవితం స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం అని అనంతపురం సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి జెసి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం అని, సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా పేరుగడించారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు విశేష కృషిచేశారని వారి ఆశయసాధనకు ప్రతిఒక్కరం కృషిచేద్దామని అన్నారు.

# వెరిఫికేషన్కు దరఖాస్తు చేసుకోండి

పెద్దవడుగూరు: మేజర్ న్యూస్.మండల వ్యాప్తంగా దివ్యాంగ పింఛన్ పొందుతూ.. ఇటీవల రద్దైన ప్రతి ఒక్క రూ ఎంపీడీఓ కార్యాలయంలో దివ్యాంగ ధ్రువీ కరణ పత్రం, ఆధార్కార్డు, ఇటీవల జారీచేసిన నోటీసుతో దరఖాస్తు చేసుకోవచ్చని ఏవో సూచించారు. మండల వ్యాప్తంగా 252 మందికి సచివాలయాల ద్వారా నోటీ సులు పంపిణీ చేశామన్నారు. డబ్బులిస్తే తిరిగి పింఛన్ వచ్చేలా చేస్తామని చెప్పే వారి మాట లను నమ్మి మోసపోవద్దన్నారు. అర్హులైతే తప్పక పింఛన్ మంజూరు చేస్తామన్నారు.

# 25న జిల్లా మహిళా సీనియర్

# సాఫ్ట్బాల్ క్రీడాకారుల ఎంపిక

అనంతపురం, మేజర్ న్యూస్ ఈనెల 25వ తేదీన ఆర్డిటి క్రీడా మైదానంలో జిల్లా సీనియర్ మహిళా సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు గాయత్రి కార్యదర్శి గంగమ్మ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలో సాఫ్ట్బాల్ క్రీడా లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు ఇదొక సువర్ణ అవకాశమని వారు తెలిపారు. ఎంపికలలో రాణించిన క్రీడాకారిణులకు ఈనెల 30 31వ తేదీలలో గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళల సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని వారు వెల్లడించారు. క్రీడాకారిణిలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు..

# నేడు గోరంట్లలో అవొపా ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ

అనంతపురం మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని సుమారు 1000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తామని అవొపా గౌరవ అధ్యక్షులు సుకుమార్ గుప్తా, గౌరవ సలహాదారులు రాజేష్, మంజునాథ్, సునీల్ కుమార్, శ్రీనాథ్, లలిత జ్యువెలర్స్ రాజా, అధ్యక్షులు శబరిష్, కమిటీ సభ్యులు రవితేజ, మురళీకృష్ణ ఉపాధ్యాయులు రమేష్ పనింద్ర కిషోర్ చీమిరాల వెంకటేష్ బాలాజీ గుడివాడ రాఘవేంద్ర, శివ, మితిలేసు నరేంద్ర విష్ణు కృష్ణయ్య త్రినేష్ దినేష్ అన్నం మనికంట అర్జున్ తదితరులు తెలిపారు. ఆదివారం సాయంత్రం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి కళ్యాణమండపం, హెచ్ పి పెట్రోల్ బంక్, భారత్ పెట్రోల్ బంక్ లలో విగ్రహాలు పంపిణీ చేస్తామని, గోరంట్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి



పెద్దవడుగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పండగ సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసు కోవాలని సీఐ రామసుబ్బయ్య స్థానిక ఎస్సై ఆంజనేయులు తెలిపారు. పోలీస్ స్టేషన్ లో సీఐ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తీసుకోకుండా గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. గణేష్ మండ పాలకు మీ సేవ ద్వారా గణేష్ చతుర్థి ఆన్లైన్ లింక్ నందు కూడా తప్పకుండా అనుమతి కోసం అప్లై చేసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ట నిర్వాకులు మూడు రోజులు మాత్రమే అనుమతి ఉంటుంద న్నారు. గణేష్ ఉత్స వాల సందర్భంగా మండపాల వద్ద గాని నిమజ్జనం ఊరేగింపు రోజున గాని డీజే లకు అనుమతులు లేవ న్నారు. మండపాల వద్ద ఊరేగింపులో కుల, మత రాజకీ యాలను కించపరి చేలా, రెచ్చగొట్టే విధం గా పాటలు పెట్టిన లేక ఇతర కార్యక్రమాలు నిర్వహించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ నిబం ధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా డీజే వాహనాలు కూడా సిజ్ చేసి నిర్వాహ కులపై కేసులు నమోదు చేస్తామ న్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం

రాప్తాడు మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని సర్పంచ్ సాకే తిరుపాల్ , ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్ గ్రామపంచాయతీ ప్రజలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపాల్ ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్లు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఇంటి దగ్గర చెత్త గుంటను తవ్వుకోవడానికి ప్రభుత్వం 1200 రూపాయలను మంజూరు చేస్తుందని బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడవేయకుండా చెత్త గుంటలలో మాత్రమే చెత్తను వేయాలని ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గ్రామ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు ప్రజలు పారిశుద్ధ కార్మికులకు సహకరించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రేమ్ కుమార్ సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

# 30న విజయవాడలో స్ఫూర్తి కార్యక్రమానికి తరలిరండి

## - విస్తృత ప్రచార కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సంచార, అర్ధసంచార విముక్తి దినోత్సవంను పురస్కరించుకొని ఈనెల 30న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించనున్న స్ఫూర్తి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని అనంతపురం అసెంబ్లీ ద్వారకా మండలంలో ఉన్న సంచార జాతులలో ఒకరైన బుడబుడక్కల కుల పెద్దలను బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కలసి 30న విజయవాడలో జరిగే స్ఫూర్తి సభకు హాజరుకావాలని కరపత్రాలు అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేష్ బుడబుక్కల కులస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పాయ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే సంచార జాతులలో సంబంధించి కుల గణన మొదలు పెట్టారన్నారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ మరింత ముందు అడుగు వేసి ప్రభుత్వం ద్వారా సీడ్ పథకం అమలు చేసి, డిఎన్టి కమిషన్ ఏర్పాటు చేసి పద్మ అవార్డులు కూడా ఇచ్చి గౌరవిస్తున్నారని కొనియాడారు. సంచార జాతుల సంక్షేమం పట్ల అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదికి బుడబుక్కల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ , జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ బీమా , యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ , దామోదర్ , అయ్యన్న, డాక్టర్ డి నరేష్ కుమార్ నాయక్, స్థానిక బుడుబుక్కల కులస్తుల నాయకులు పాల్గొన్నారు.



# నారాయణ కళాశాలలో విద్యార్థుల ముష్టి యుద్ధం

## రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ - డీఎస్పీ శ్రీనివాస్ కౌన్సిలింగ్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని అంబేద్కర్ భవన్ సమీపంలో ఉండే నారాయణ కళాశాలలో విద్యార్థులు ఒకరినొకరు మొహం పగిలేలా తీవ్రస్థాయిలో కొట్టుకున్నారు మాట మాట పెరిగింది ఒకరినొకరు, తీవ్రంగా కొట్టుకోవడంతో, దెబ్బలు తిన్న విద్యార్థి తన తల్లిదండ్రులతో కలిసి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వచ్చారు. డి.ఎస్.పి శ్రీనివాసులు రెండో పట్టణ పోలీస్ స్టేషన్కు చేరుకొని విద్యార్థులు ఇద్దరికీ కేసులు పెట్టుకోరాదని ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందని సముదాయించి ఇంకోసారి ఇలా జరగకుండా చూడాలని కళాశాల ప్రిన్సిపాల్ కి చివాట్లు పెట్టి పంపించి వేశారు. విద్యార్థుల గొడవలు అన్ని కళాశాలలో జరుగుతున్నప్పటికీ కౌన్సిలింగ్ చేయాల్సిన టీచర్లు ఉపాధ్యాయులు అప్పుడప్పుడు కౌన్సిలింగ్ పేరుతో సలహాలు సూచనలు ఇచ్చే పెద్దలు నామమాత్రంగానే వ్యవహరిస్తున్నడంతో విద్యార్థులు చేయి దాటి పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రతి కళాశాలలోనూ ర్యాగింగ్లు జరగకుండా గొడవలు జరగకుండా నెలకోసారి కౌన్సిలింగ్ నిర్వహించే అధికారుల సైతం వారు బిజీలో




వారు ఉండి పూర్తిస్థాయిగా పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి విద్యార్థి దశలో తెలిసి తెలియని తప్పులు చేస్తూ ఉన్న విద్యార్థులకు పూర్తిగా విద్యాబుద్ధులు చెబుతూ సమాజంలో జరుగుతున్న అరాచకాలను కూడా చెప్పాల్సిన ఉపాధ్యాయులు అధికారులు కరువయ్యారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు అధికారులు నెలకోసారి కౌన్సిలింగ్ నిర్వహిస్తే విద్యార్థులు పూర్తిస్థాయిలో గొడవలకు దిగే ప్రమాదం తగ్గుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..

అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని “వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల” పై తమ తోటి వారికి అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జెసి పాల్గొని అధికారులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆగస్టు మాసానికి సంబంధించి స్వచ్ఛ ఆంధ్ర థీమ్ వర్షాకాల నేపథ్యంలో మాన్సూన్ హైజీన్ అని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి



రోజు కొంత సమయం కేటాయించి తమ వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే దిశగా సంకల్పానికి కట్టుబడి ఉండాలని, తోటి వారికి కూడా “వర్షాకాలంలో కలిగే అనారోగ్య సమస్యలు, తగు జాగ్రత్తల” పై అవగాహన కల్పించాలని వారు కోరారు.

# పరిశ్రమల భూముల్లో చెట్ల కొట్టివేతకు అనుమతి కోరిన రియల్టర్లు..

పరిగి మేజర్ న్యూస్ : మండలంలోని షుగర్ ఫ్యాక్టరీ పరిశ్రమకు కేటాయించిన భూములను తాము కొనుగోలు చేశామని ఈ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అడ్డంగా ఉన్న చెట్లను కొట్టించేందుకు అనుమతి ఇవ్వాలని సన్ లాడ్జ్ కన్సల్టెంట్స్ అండ్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం పరిగి తహసిల్దార్ కు దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ భూములు పరిశ్రమల కోసం గతంలో కారుచౌకగా షుగర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అప్పచెప్పమనీ పరిశ్రమల కోసం కేటాయించిన భూములను పరిశ్రమల కోసమే వినియోగించుకోవాలని రైతులు పోరాడి, ఈ భూములలో లేఔట్లు వేయరాదని రైతులు పలుమార్లు భూ పోరాటాలు చేసి భూమి చదును పనులను ఆపివేయడమే కాకుండా ఇక్కడ ఉన్న చెట్లను కొట్టరాదని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. భూమి చదును, చెట్ల నరికివేతను ఆపి ఈ భూముల కోసం సుప్రీంకోర్టు ను సైతం ఆశ్రయించారు. అయితే చిన్న వైఫల్యంతో కేసు నెగ్గలేకపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఈ భూములలో మళ్లీ లేఅవుట్ ఏర్పాటుకు యాజమాన్యం సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో లేఅవుట్ కు అడ్డంగా ఉన్న ఏళ్లనాటి వేలాది చెట్లను కొట్టి వేసేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారదారులు సిద్ధమై ఈ చెట్ల నరికివేతకు అనుమతులు



ఇవ్వాలని తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకుని అనుమతులు రాక ముందే భూముల్లో ల్యాండ్ డెవలప్మెంట్ పనులు నిర్వహిస్తుండటంపై ఆమె స్పందించారు. పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో చెట్లను నరికి వేయడం చట్టరీత్య నేరమని వెంటనే ల్యాండ్ డెవలప్మెంట్ పనులను ఆపి, అనుమతులు వచ్చిన తర్వాతే పనులు చేసుకోవాలన్నారు. చెట్ల తొలగింపుకు అనుమతులు ఇవ్వడం తమ పరిధిలో లేదని ఇది అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. అప్పటివరకు ఈ ప్రాంతంలో ఉన్న ఏ చెట్టును నరికిన, కొట్టివేసిన చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.